ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No : TELTEL/2008/24799

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 16 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 249 | పేజీలు: 12 | వెల: రూ.3

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: షష్టి - 26:02:52 వరకు నక్షత్రంఉత్తరాషాఢ - 23:29:28 వరకు కరణంకౌలవ - 12:45:43 వరకు, తైతిల - 26:02:52 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - నిండా రాత్రి వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL

ప్రజాజ్యోతి
తెలుగు దిన పత్రిక

On this National Press Day

Our Newspaper reiterates its commitment to free, fair and ethical journalism.

November 16, 2026

మళ్లీ ఎన్‌విడియా సీఈఓగా జెన్సన్ హువాంగ్..!

జెన్సన్ హువాంగ్ రీఎంట్రీకి పక్కా ప్లాన్
తిరిగి బాధ్యతల్లోకి తీసుకురావాలంటూ మద్దతు

వాషింగ్టన్: ఎన్విడియా సీఈఓగా జెన్సెన్ హువాంగ్‌ను తిరిగి నియమించాలంటూ సాగుతున్న ప్రచారానికి టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. 33 ఏళ్ల క్రితం తాను సహ వ్యస్థాపకుడిగా మొదలైన సంస్థకు హువాంగ్ రాజీనామా చేసిన 2 రోజుల తర్వాత, మిగతా 2లో..

డిసెంబర్ మొదటి వారంలో శీతాకాల సమావేశాలు

మళ్లీ తెరముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!
కీలకమైన రెండు బిల్లులపై సర్వత్రా ఉత్కంఠ!



ఈ సమావేశాల్లో ప్రధానంగా 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలుతో ముడిపడి ఉన్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం పొందడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. మరోవైపు ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ, ఎన్నికల సంఘం పనితీరుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతుండటంతో ఈసారి సమావేశాలు అత్యంత వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.
2029 సార్వత్రిక ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలంటే నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి. ఇందులో భాగంగా లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచేందుకు ఉద్దేశించిన మిగతా 12లో..

సంక్రాంతి ప్రయాణికులకు 'రిగ్రెట్'

ప్రధాన రైళ్లలో పూర్తయిన రిజర్వేషన్లు
ఏకంగా వందల్లో వెయిటింగ్ లిస్టు

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లాలనుకునే నగరవాసులకు రైలు ప్రయాణం ఇప్పటి నుంచే భారంగా మారింది. పండుగకు ఇంకా 2 నెలల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రైళ్లలో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయి. ముఖ్యంగా జనవరి 11, 12, 13వ తేదీల్లో హైదరాబాద్ నుంచి తెలంగాణలోని ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రైళ్లు అన్నింటిల్లో 'రిగ్రెట్' చూపిస్తోంది. అంటే వెయిటింగ్ లిస్టులోనూ టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఏమాత్రం లేదని అర్థం. కొన్ని రైళ్లలో వెయిటింగ్ లిస్టు ఏకంగా వందల్లో ఉంది. రైళ్లలో రిజర్వేషన్ గరిష్ఠంగా 60 రోజుల ముందు బుక్ చేసుకునే అవకాశం ఉంది. బుకింగ్ మొదలవ్వడమే ఆలస్యం నిమిషాల్లో టికెట్లన్నీ హాట్‌కేకుల్లా అయిపోయాయి. సంక్రాంతికి 3 రోజుల ముందు నుంచే ప్రయాణాలకు సిద్ధమవుతున్నారు. దీని ఫలితంగా మిగతా 12లో..



డిజిటల్ దిశగా ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్

ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి ల్యాబ్, ఫార్మసీ, వైద్య సేవలు!

హైదరాబాద్‌లోని ప్రభుత్వ క్యాన్సర్ హాస్పిటల్ ఎంఎన్‌జేలో డిజిటల్ రికార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రి వైద్య సేవల్లో మరింత పారదర్శకత, నాణ్యతను పెంపొందించడంలో భాగంగా అత్యంత కీలకమైన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్)ను అమలు చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీని ద్వారా ఆసుపత్రిలోని అన్ని క్లినికల్ విభాగాలు, ఫార్మసీ, లాబోరేటరీ సర్వీసెస్‌తో పాటు ఇతర కీలక విభాగాలన్నీ ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి రానున్నాయి. ఇప్పటికే నిమ్స్‌లో ఈ సేవలను విజయవంతంగా అమలు చేస్తున్నారు. అదే తరహాలో ఎంఎన్‌జేలో కూడా ఏర్పాటు చేసేందుకు గాను మిగతా 12లో..





రాష్ట్రానికి రండి..

అభివృద్ధికి నిధులు ఇవ్వండి..
రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం..
కరవు నుంచి గట్టెక్కించండి
పీఎంను కరవు సాయం కోరిన సీఎం
ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ
సీఎంతో పాటు మంత్రుల కూడా భేటీ
ఇరిగేషన్ ప్రాజెక్టులపై కీలక చర్చ
సాగునీటి ప్రాజెక్టులపై ప్రతిపాదనలు
వివాదాల పరిష్కారానికి సహకరించాలి
గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధానికి ఆహ్వానం

న్యూఢిల్లీ: ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా గేమ్స్‌కు హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడా, యువజ వ్యవహారాల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, గోదావరి జలాలు, ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో పరిస్థితులపై కేంద్రం సాయాన్ని కోరారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలతో పాటు ఎల్‌నినో ప్రభావంపై చర్చించి, కేంద్రం సాయాన్ని కోరేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి తదితరులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధానికి నివేదించి, వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, కేంద్రం నుంచి సాయం అందించాలని కోరారు. దీంతో పాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రధాని దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర నుంచి, సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ నుంచి సమ్మతి ఇప్పించాలని కోరినట్లు తెలుస్తోంది. అలాగే గోదావరి- కావేరీ నదుల అనుసంధానం ప్రాజెక్టును మిగతా 2లో..

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పనులు వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం వేగంగా అందజేస్తున్నామని సీఎం తెలియజేశారు. పీఎం మోదీతో రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆదివారం సమావేశం అయ్యారు. సమావేశంలో కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు.

ఫిలిప్పీన్స్ పర్యటనకు ప్రధాని మోదీ

ఆసియా సదస్సుల్లో పాల్గొనేందుకు పర్యటన
అత్యంత కీలకం కానున్న క్వాడ్ సమావేశం

ఆగ్నేయాసియా దేశాలతో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల ఫిలిప్పీన్స్ పర్యటనకు సోమవారం బయలుదేరారు. మనీలాలో జరిగే 23వ ఆసియాన్-భారత్ సదస్సు, 21వ తూర్పు ఆసియా సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రతతో పాటు ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని విస్తరించడంపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చించనున్నారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేపడుతున్నట్లు ప్రధాని వెల్లడించారు. పర్యటనకు బయలుదేరే ముందు ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 23వ ఆసియాన్-భారత్ సదస్సులో 11 సభ్యదేశాల ఆగ్నేయాసియా మిగతా 2లో..





నేటినుండి తెరుచుకోనున్న శబరిమల ఆలయం

41 రోజుల పాటు తెరిచి ఉండనున్న ఆలయం
ఏఐ కెమెరాలతో క్రౌడ్ కంట్రోల్ ఏర్పాట్లు

శబరిమల అయ్యప్ప స్వామి మండల-మకరవిళక్కు యాత్రకు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. నవంబర్ 16 నుంచి 41 రోజుల పాటు ఆలయం తెరిచి ఉండనుంది. ఈసారి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మిగతా 12లో..

కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల కుంభకోణాలు

మోదీపై నాలుగు అణాల అవినీతి ఆరోపణ కూడా లేదు
కాంగ్రెస్ తన అసహనాన్ని వివిధ మార్గాల్లో బయటపెడుతోంసది
కాంగ్రెస్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ గత పాలనలో రూ. 12 లక్షల కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ మచ్చలేని పాలనతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. గత 12 సంవత్సరాల తమ పాలనలో ప్రధాని మోదీపై కనీసం నాలుగణాల అవినీతి ఆరోపణ కూడా రాలేదని ఆయన స్పష్టం చేశారు. వరుసగా 3 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత కాంగ్రెస్ పార్టీ తన అసహనాన్ని వివిధ మార్గాల్లో బయటపెడుతోందని అమిత్ షా ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన మిగతా 2లో..

టీజీపీఎస్సీలో కొత్త సంస్కరణలు..

పరీక్షలైన మూడు వారాల్లోనే తుది ఫలితాలు..
శరవేగంగా టీజీపీఎస్సీ ఉద్యోగ నియామకాలు
ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతం

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కొత్త సంస్కరణలను అమలు చేస్తోంది. పరీక్షల నిర్వహణ నుంచి తుది ఎంపిక జాబితా విడుదల వరకు నిర్దిష్ట గడువును పాటిస్తూ నియామక ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు పూర్తయిన మిగతా 2లో..

లలిత్ మోదీకి బ్రిటిష్ పౌరసత్వం

సెప్టెంబర్ 15న స్వీకరించినట్లు ప్రకటన

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, వివాదాస్పద వ్యాపారవేత్త లలిత్ మోదీ అధికారికంగా బ్రిటన్ పౌరసత్వం స్వీకరించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15న తాను బ్రిటన్ పౌరుడిగా మారినట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. ఇది తన జీవితంలో ఎంతో గర్వకారణమైన, వ్యక్తిగతమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శనివారం ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మిగతా 12లో..



శ్రీశైలంలో తగ్గిన నీటిమట్టం..

తెలుగు రాష్ట్రానికి జీవనాడి అయిన శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం క్రమేణా తగ్గిపోతున్నది. మిగతా 12లో..

సంపాదకీయం

ఎలాంటి సందేశాన్ని తీసుకుంటారు?

అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం జరిగింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అమెరికన్ ఓటర్లు ఊహించని షాక్ ఇచ్చారు. ప్రతిష్ఠాత్మకంగా జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రతిపక్ష డెమొక్రాటిక్ పార్టీ ఘనవిజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్‌లోని ఉభయ సభలతో పాటు పలు కీలక రాష్ట్రాల గవర్నర్ పదవులను డెమొక్రాట్లు కైవసం చేసుకున్నారు. రిపబ్లికన్ పార్టీ కంచుకోటలైన టెక్సాస్, జార్జియాలలో సైతం ట్రంప్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న నిత్యావసర ధరలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహమే ట్రంప్ పార్టీని నిండా ముంచింది. ఈ తరుణంలో అభ్యర్థి ఎవరైనా మీ ఓటు మాత్రం అధ్యక్షుడు ట్రంప్‌కే పడుతుందని ఆయన చెప్పారు. అయితే మధ్యంతర ఎన్నికల ఫలితాలు అధ్యక్షుడికి రాజకీయంగా షాకిచ్చాయి. రిపబ్లికన్ పార్టీ యూఎస్ కాంగ్రెస్‌లోని సెనేట్, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో నియంత్రణ కోల్పోయింది. ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ రెండు సభల్లోనూ మంచి ఫలితాలు సాధించింది. ఎన్నికల ఫలితాలు అమెరికా అధ్యక్షుడి రాజకీయ అధికారంపై ప్రభావం చూపిస్తాయి. అందుకే ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఫలితాలు ప్రపంచ దౌత్యం, అంతర్జాతీయ వాణిజ్యం, భారత్ వంటి దేశాలతో అమెరికా భాగస్వామ్యాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. భారత్‌కు అమెరికా అత్యంత కీలకమైన భాగస్వామి. వాణిజ్యం, సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, ప్రాంతీయ భద్రత వంటి అనేక అంశాల్లో ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయి. ట్రంప్ ఓటమి అమెరికా రాజకీయ వాతావరణాన్ని మార్చవచ్చు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రంప్‌ను కలిసేందుకు రెండు అవకాశాలు ఉన్నాయి. మొదటిది ఈ నెలలో మనీలాలో జరిగే ఈస్ట్ ఆసియా సదస్సు. రెండోది డిసెంబరులో మయామిలో జరిగే జీ-20 సదస్సు. కొంతకాలంగా ఊగిసలాటలో ఉన్న రెండు దేశాల సంబంధాలకు ఈ భేటీల ద్వారా భారత్ ఒక కొత్త దిశను ఇవ్వవచ్చు. మరి ఈ మారిన అధికార బలాబలాలు వాణిజ్యం, సుంకాలు, అంతర్జాతీయ వివాదాలపై అమెరికా ప్రభుత్వ నిర్ణయాలకు అడ్డంకులు సృష్టిస్తాయా? అమెరికా మిత్రదేశాలు, ప్రత్యర్థులు తమ వ్యూహాలను మార్చుకుంటారా? సొంత దేశ రాజకీయాల్లో ట్రంప్ బలహీనపడటంతో ప్రపంచం పట్ల అమెరికా వైఖరి మారుతుందా? ఈ ప్రశ్నలపై కలెక్టివ్ న్యూస్‌రూమ్ జర్నలిజం డైరెక్టర్ ముకేశ్ శర్మ.. వాషింగ్టన్ కేంద్రంగా పని చేసే జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి, లండన్‌కు చెందిన జర్నలిస్ట్ జుబేర్ అహ్మద్, అమెరికాలో భారత మాజీ రాయబారి అరుణ్ కుమార్‌లతో చర్చించారు. "ట్రంప్ ప్రభుత్వంలో అవినీతి ఒక ప్రధాన సమస్యగా మారింది" అని వాషింగ్టన్‌కు చెందిన జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి చెప్పారు. "వివిధ విశ్లేషణలు, అభిప్రాయ సేకరణలు, ఓటర్లతో జరిపిన సంభాషణల్లో అవినీతి అనేది కీలకమైన అంశంగా బయటపడింది" అని ఆమె వివరించారు. ఇజ్రాయెల్‌కు మద్దతివ్వడం కూడా ఎన్నికల్లో పెద్ద చర్చనీయాంశమైంది. ఇజ్రాయెల్‌కు సైనిక, ఆర్థిక సాయం అందించడంపై ఓటర్లలో ఇంతటి తీవ్రమైన భేదాభిప్రాయాలు, చర్చలు అమెరికా రాజకీయ చరిత్రలో చాలా అరుదుగా చూశామని ఆమె చెప్పారు. ఇరాన్ యుద్ధం, ద్రవ్యోల్బణం వల్లే తాము ఓడిపోయామని వైస్ ప్రెసిడెంట్ జె.డి. వాన్స్ కూడా బహిరంగానే ఒప్పుకున్నారు. ప్రస్తుత హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ (ఆయన జనవరి వరకు పదవిలో ఉంటారు) భవిష్యత్తులో హౌస్ రేసుల్లో పోటీ చేయనని ప్రకటించారు. ఎన్నికలకు ముందే చాలామంది రిపబ్లికన్ అభ్యర్థులు వలస విధానం, ఇరాన్ యుద్ధంపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాలకు దూరంగా జరిగారు. మనం ఏ మీడియా సంస్థను చూస్తున్నామనే దాన్ని బట్టి ఇది మారుతుందని అబ్బాసి తెలిపారు. ఎన్నికల ఫలితాలు రాగానే ట్రంప్ 'ఫాక్స్ న్యూస్' చానెల్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ చానెల్ కవరేజ్, తప్పుడు డేటా వల్లే ఫలితాలు తనకు వ్యతిరేకంగా వచ్చాయని ఆరోపించారు. మరోవైపు, అసోసియేటెడ్ ప్రెస్ అధికారికంగా ఫలితాలను ప్రకటించడానికి గంట ముందే డెమొక్రటిక్ పార్టీ రెండు సభలను కైవసం చేసుకుంటోందని 'సీఎన్ఎన్' వెల్లడించింది. లిబరల్ లేదా డెమొక్రటిక్ అనుకూల మీడియా సంస్థల్లో ఈ ఫలితాలపై పండుగ వాతావరణం కనిపిస్తోంది. 'న్యూయార్క్ టైమ్స్' వంటి ప్రధాన వార్తా సంస్థల విశ్లేషణల్లో మరో రకమైన చర్చ నడుస్తోంది. రెండేళ్లుగా అమెరికా అంతటా ట్రంప్ సృష్టించిన రాజకీయ వాతావరణానికి భిన్నంగా, ఇప్పుడు లిబరల్ పత్రికలు సరికొత్త ఆశలను వ్యక్తపరుస్తున్నాయి. అమెరికా తన రాజకీయ వ్యవస్థను సంస్కరించుకోవడానికి, గత తప్పులను సరిదిద్దుకోవడానికి ఈ ఫలితాలు ఒక అవకాశమని విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల వల్ల కాంగ్రెస్‌లో రిపబ్లికన్ పార్టీ మెజారిటీ కోల్పోయింది. దీనివల్ల ప్రెసిడెంట్ ట్రంప్‌కు రాబోయే రెండేళ్లు చాలా కష్టంగా మారతాయని లండన్‌కు చెందిన జర్నలిస్ట్ జుబేర్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. "రాజకీయ పరిభాషలో చెప్పాలంటే ట్రంప్ ఇప్పుడొక 'సిట్టింగ్ డక్' (సత్తువ లేని నాయకుడి) స్థితికి చేరుకుంటారు. ఆయన అధికారం, నిర్ణయాలు తీసుకునే శక్తి మునుపటిలా ఉండవు. అయితే ఇది ప్రధానంగా దేశీయ విధానాలకే వర్తిస్తుంది" అని వివరించారు. "విదేశాంగ విధానానికి వస్తే అధ్యక్షుడికి ఇంకా విస్తృతమైన అధికారాలు ఉంటాయి. ఉదాహరణకు సుంకాల విషయానికొస్తే ట్రంప్ ఇప్పటివరకు తన ఇష్టానుసారమే ఇతర దేశాలపై సుంకాలు విధించారు. భారత్‌పైనా అలాగే చేశారు" అని జుబేర్ అహ్మద్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యక్షుడు ఇరాన్‌పై రేపు యుద్ధం ప్రకటించాలన్నా దాడి చేయాలన్నా కాంగ్రెస్‌కు ఆపే అధికారం లేదు. కానీ అమెరికా రాబోయే రోజుల్లో యుద్ధాన్ని కొనసాగించాలంటే నిధులు కావాలి. ఆ బడ్జెట్ కోసం ప్రభుత్వం కాంగ్రెస్ వైపు చూడాల్సిందే. కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజారిటీ లేనందున ట్రంప్ ప్రభుత్వం బడ్జెట్ ఆమోదం చట్టాల తయారీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీనివల్ల ఎక్కువ కాలం యుద్ధాన్ని కొనసాగించడం సవాలుగా మారుతుంది. ఎందుకంటే కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు జనవరి 3న ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో డెమొక్రాట్ల మెజారిటీ ఉంటుంది. పైగా ఈ ఎన్నికల్లో యుద్ధానికి వ్యతిరేకంగా ఇజ్రాయెల్ పట్ల అమెరికా విధానాలను తప్పుబడుతూ మాట్లాడిన ఏడుగురు పాలస్తీనా అనుకూల నాయకులు సెనేట్, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎన్నికయ్యారు. వీరికి ప్రజల మద్దతు లభించింది. ఇప్పుడు వీరు కాంగ్రెస్ ఉభయ సభల్లోనూ "ఇజ్రాయెల్‌కు ఏటా ఇచ్చే 4 బిలియన్ డాలర్ల సైనిక సహాయాన్ని ఎందుకు కొనసాగించాలి? దాన్ని నిలిపివేసి ఇజ్రాయెల్‌ను కట్టడి చేయాలి" అని డిమాండ్ చేయవచ్చు. అయితే ట్రంప్ మొదటి విడత తర్వాత జో బైడెన్ అధ్యక్షుడు అయినప్పుడు ఆయన ఇజ్రాయెల్‌కు మరింత బలంగా మద్దతు ఇచ్చారు. కాబట్టి కాంగ్రెస్‌లో డెమొక్రాట్లు పైచేయి సాధించినప్పటికీ ఇజ్రాయెల్‌విషయంలో పెద్దగా మార్పులు రాకపోవచ్చని జుబేర్ అహ్మద్ భావిస్తున్నారు. దేశంలో పెరిగిన ద్రవ్యోల్బణానికి యుక్రెయిన్ యుద్ధమే కారణమని ట్రంప్ మద్దతుదారులు ఆరోపిస్తున్నట్లు వాషింగ్టన్ జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి చెబుతున్నారు. యుక్రెయిన్ యుద్ధం కొనసాగడం, అమెరికా దానికి మద్దతు ఇవ్వడం వారికి నచ్చడం లేదు. రష్యాతో రాజీ చేసుకోవాలని అమెరికా యుక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తోంది. అయితే యుక్రెయిన్ అందుకు సిద్ధంగా లేదని జుబేర్ అహ్మద్ చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత, యుద్ధాన్ని ముగించి రష్యాతో ఒక ఒప్పందానికి రావాలంటూ యుక్రెయిన్‌పై అమెరికా తెచ్చే ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన భావిస్తున్నారు. "దీనివల్ల పెద్దగా మార్పులు వస్తాయని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ట్రంప్ ఇంకా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల కుంభకోణాలు

మొదటిపేజీ తరువాయి..

భారత్ సమిట్ -2026లో '2014లోనే భారత ప్రజాస్వామ్యం ధ్వంసమైందని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని' కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష



నేత రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో అమిత్ షా దీనికి కౌంటర్ ఇచ్చారు. దేశాన్ని అంతర్జాతీయ వేదికలపై విమర్శించడం ద్వారా అధికారంలోకి రాలేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ- అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను దిగజార్చడం ద్వారా అధికారం దక్కదని అమిత్ షా అన్నారు. 'రాహుల్ గాంధీకి నేను ఒక సలహా ఇస్తున్నాను. అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అప్రతిష్టపాలు చేయడం వల్ల మీకు అధికారం రాదు. మీకు నిజంగా అధికారం కావాలంటే విదేశీ పర్యటనలు ఆపి, భారతదేశంలోని గ్రామాల్ని సందర్శించండి. అప్పుడు ఏదో ఒక రోజు మీ వంతు రావొచ్చు.' అని పేర్కొన్నారు. ప్రపంచమంతా కొనియాడుతున్న మోదీ నాయకత్వాన్ని, భారత అభివృద్ధి ప్రయాణాన్ని దెబ్బతీయాలని రాహుల్ చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్ తన మాట వినరని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే దారిలో ఆయన్ను అనుసరిస్తే మరో 30 ఏళ్ల పాటు ఆ పార్టీ అధికారంలోకి రాదని షా జోస్యం చెప్పారు.కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన 'భారత సమిట్- 2026' వేదికగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై అమిత్ షా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి దేశ విదేశాల నుంచి వామపక్ష భావజాలాన్ని ప్రచారం చేసే వారిని కాంగ్రెస్ ఆహ్వానించిందని విమర్శలు గుప్పించారు. భారత్ సమిట్ పేరుతో నిర్వహించిన సదస్సులో రాహుల్ గాంధీ భారత వ్యతిరేక అభిప్రాయాలను వ్యక్తం చేశారని షా ఆరోపించారు.భారత్ సమిట్‌లో మాట్లాడిన రాహుల్ 2014 ఎన్నికల ప్రక్రియలో గతంలో ఎన్నడూ చూడని మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. అప్పుడే భారత రాజకీయ వ్యవస్థలోకి కోట్లాది మొత్తం నగదు ప్రవహించి ఎన్నికల స్వరూపాన్నే మార్చివేసిందని అన్నారు. అసలు ఈ ప్రభావాన్ని ప్రతిపక్షాలు తొలుత అర్థం చేసుకోలేక షాక్‌కు గురైనట్లు రాహుల్ పేర్కొన్నారు. తర్వాత దేశ రాజకీయాల్లో చోటు చేసుకున్న సంక్షోభాలకు కారణాలను గుర్తించినట్లు తెలిపారు. అంతేకాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన సుమారు 14 కోట్ల మంది ప్రజలను కొన్ని నెలల కిందటే ఉనికిలో లేని ఓటర్లుగా లేదా ఓటర్లు కానివారిగా ప్రకటించారంటూ ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే అమిత్ షా తాజాగా తీవ్ర స్థాయిలో స్పందించారు.

ఫిలిప్పీన్స్ పర్యటనకు ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

కూటమితో భారత్‌కు ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' ప్రధాని మోదీ సమీక్షించనున్నారు. ప్రధానంగా వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ పరివర్తన, కనెక్టివిటీ, విపత్తుల నివారణ మరియు అభివృద్ధి సహకారంపై చర్చలు జరగనున్నాయి. అలాగే 'ఆసియాన్-ఇండియా ప్లాన్ ఆఫ్ యాక్షన్ (2026-2030)' అమలు తీరును నేతలు సమీక్షిస్తారు. ఆసియాన్ దేశాలతో భారత్ వార్షిక వాణిజ్యం సుమారు 122 బిలియన్ డాలర్లుగా ఉంది, ఇది న్యూఢిల్లీకి అత్యంత కీలకమైన ఆర్థిక భాగస్వామిగా నిలుస్తోంది. భారత్, ఆసియాన్ దేశాలు 2026 సంవత్సరాన్ని 'ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరం'గా జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ పర్యటనలో మారిటైమ్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత లభించనుంది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీతో పాటు రక్షణ రంగంలో గస్తీ నౌకలు, రాడార్లు, గగనతల రక్షణ వ్యవస్థలు, హెలికాప్టర్లు, డ్రోన్ల సరఫరా వంటి అంశాలపై భారత్ దృష్టి సారించింది. ఇటీవల సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన రెండో ఆసియాన్-ఇండియా మారిటైమ్ విన్యాసాలు, అక్టోబర్‌లో ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ థింక్ ట్యాంక్ ఫోరమ్ కొనసాగింపుగా ఈ చర్చలు జరగనున్నాయి. 21వ తూర్పు ఆసియా సదస్సులో ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలతో పాటు ఇండో-పసిఫిక్ భద్రతపై ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంతం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల ఒప్పందం ప్రకారం సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, నౌకాయాన స్వేచ్ఛను గౌరవించాలని భారత్ మరోసారి స్పష్టం చేయనుంది. దీనితో పాటు ఉగ్రవాదం, సరిహద్దు నేరాలు, సైబర్ మోసాలు, మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ మరియు మనీలాండరింగ్ కట్టడిపై సహకారం గురించి చర్చించనున్నారు. ఈ పర్యటనలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల 'క్వాడ్' సమావేశం అత్యంత కీలకం కానుంది. 2024 సెప్టెంబర్ తర్వాత ఈ నాలుగు దేశాల అధినేతలు కలుసుకోవడం ఇదే మొదటిసారి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా పెరుగుతున్న సైనిక ప్రభావాన్ని ఎదుర్కోవడం, ఆర్థిక భద్రత, వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పనపై ఈ భేటీలో కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అక్టోబర్ 31న అట్లాంటాలో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల భేటీలో ఇండో-పసిఫిక్ దేశాల్లో విశ్వసనీయ కృత్రిమ మేధ (ూ×) కోసం 85 మిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక, సాంకేతిక సాయం అందించాలని నిర్ణయించారు. సాధారణంగా క్వాడ్ సభ్యదేశాల్లోనే ఈ సదస్సు జరుగుతుండగా, ఈసారి అమెరికా ఆధ్వర్యంలో మనీలాలో నిర్వహించడం విశేషం.

రాష్ట్రానికి రండి..

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్కసాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి చేపట్టాలని, ఈ ప్రాజెక్టు ద్వారా తరలించే జలాల్లో 50 శాతం వాటాను తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. సీతమ్మసాగర్ బ్యారేజీకి త్వరితగతిన పర్యావరణ అనుమతులు లభించేలా చొరవ తీసుకోవాలని కూడా ప్రధానిని కోరినట్లు సమాచారం. తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభోత్సవం లేదా ముగింపు వేడుకల్లో పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీని సీఎం రేవంత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ ఎస్.జైపాల్ రెడ్డి



పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకంలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వ్యయం చేసినా పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగు నీటి ప్రయోజనాలు అందడం లేదని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చినందున ఏమాత్రం ఆలస్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌లో డిసెంబరు నెలలో నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మోదీని రేవంత్ ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను పీఎంకు సీఎం అందజేసి, గేమ్స్ లోగో, మస్కట్‌ల గురించి వివరించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 7,000 మందికి పైగా అత్యుత్తమ యువ క్రీడాకారులు పాల్గొననున్నారని, భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు వారికి ఇదొక చక్కని వేదిక కానుందని సీఎం వివరించారు. మరోవైపు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో క్రీడల నిర్వహణకు స్టేడియాలు సిద్ధం చేసినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం తెలిపారు. 27 క్రీడాంశాల్లో 7,000 మందికి పైగా క్రీడాకారులు తలపడనున్నారని తెలిపారు. మూడేళ్లలోనే రాష్ట్ర క్రీడా బడ్జెట్‌ను రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంచినట్లు సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఇప్పటికే 61 మినీ స్టేడియాల నిర్మాణం పూర్తి కాగా, మరో 15 స్టేడియాల పనులు వివిధ దశల్లో ఉన్నాయని రేవంత్ వివరించారు. తెలంగాణలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించనున్నారు. అదే సమయంలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని కూడా ప్రధాని మోదీని ఆహ్వానించారు. తెలంగాణలో క్రీడారంగ అభివృద్ధికి ఈ పోటీలు దోహదపడతాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

ప్రధాని మోదీతో సమావేశం తర్వాత కూడా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకం బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ లాయర్ సిద్ధార్థ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్‌లో కూడా పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలతోనూ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

మళ్లీ ఎన్‌విడియా సీఈఓగా జెన్సన్ హువాంగ్..!

మొదటిపేజీ తరువాయి..

ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ మద్దతు తెలిపింది. ఈ పిటిషన్‌పై తాను కూడా సంతకం చేస్తున్నట్లు మస్క్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. 'స్టాండ్ విత్ జెన్సెన్' అనే వాలంటీర్ల వెబ్‌సైట్ ద్వారా ఎన్విడియా బోర్డుకు రాసిన బహిరంగ లేఖపై ఇప్పటివరకు 43,000 మందికి పైగా సంతకాలు చేయడం విశేషం. ప్రతి 30 సెకన్లకు అప్‌డేట్ అయ్యే ఈ సైట్ వివరాల ప్రకారం, సంతకం చేసిన వారిలో 2,980 మంది ప్రస్తుత ఎన్విడియా ఉద్యోగులు, 454 మంది మాజీ ఉద్యోగులు, 24,097 మంది వాటాదారులు, 15,517 మంది ఇతర మద్దతుదారులు ఉన్నారు. అయితే ఈ ప్రచారానికి ఎన్విడియా గానీ, హువాంగ్ గానీ మద్దతు ఇవ్వలేదని, సంతకం చేసిన వారి హోదాలు సెల్ఫ్ అటెస్టెడ్ మాత్రమేనని నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి సరైన విచారణ ప్రక్రియ లేకుండానే హువాంగ్‌ను తొలగించారని, వివాదంలో ఉన్న మహిళ గూఢచారి అనడానికి బోర్డు ఎలాంటి ఆధారాలు చూపలేదని ఈ లేఖలో పేర్కొన్నారు. కేవలం అనుమానాలు లేదా పరిచయాల ఆధారంగా జెన్సెన్ నాయకత్వం నుంచి తొలగించడం సరికాదని పేర్కొంటూ, స్వతంత్ర దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆయనను తిరిగి ఎన్విడియా సీఈఓగా నియమించాలని లేదా ఆయన లేకపోవడం సంస్థకు ఎలా మేలు చేస్తుందో పూర్తి వివరాలతో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో మస్క్‌తో పాటు ఎపిక్ గేమ్స్ సీఈఓ టిమ్ స్వీనీ, వై కాంబినేటర్‌కు చెందిన గ్యారీ టాన్, రెప్లిట్ సీఈఓ అమ్జాద్ మసాద్, కోహెరేకు చెందిన ఐడాన్ గోమెజ్, పెట్టుబడిదారుడు గావిన్ బేకర్, బైనాన్స్ సహ వ్యవస్థాపకురాలు యి హి వంటి టెక్ ప్రముఖులు సైతం సంతకాలు చేశారు.

మరోవైపు ఎన్విడియా ఉద్యోగులు సైతం హువాంగ్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. సీనియర్ ఇంజనీర్ ఎర్విన్ కూమన్స్ స్పందించారు. హువాంగ్ వ్యక్తిగత జీవితంతో తమకు సంబంధం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగితే మాత్రమే చర్యలు తీసుకోవాల్సిందే కానీ ఆయనకు న్యాయ విచారణ అవకాశం ఇవ్వాలని కోరారు. తప్పులు చేసిన వారిని ఉద్యోగం నుండి తొలగించకుండా నేర్చుకునే అవకాశం ఇవ్వాలని జెన్సెన్ ఎప్పుడూ చెప్పేవారని, ఇప్పుడు ఆయనకు అదేవిధంగా మర్యాద ఇవ్వాలని సొల్యూషన్స్ ఆర్కిటెక్ట్ ఎలియాస్ సేయిమ్ అభిప్రాయపడ్డారు. కాగా, హువాంగ్ పట్ల వ్యతిరేకత లేదా ఎగతాళి చేసే వ్యాఖ్యలున్న సంతకాలను నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. సంస్థ అంతర్గత సలహా వేదికపై కూడా 1,600 మందికి పైగా ఉద్యోగులు హువాంగ్ రీఎంట్రీకి మద్దతుగా కామెంట్లు పెట్టారని, ఆయన ఎగ్జిట్ అవ్వడాన్ని సమర్థిస్తూ ఒక్క పోస్ట్ కూడా కనిపించలేదని వైర్డ్ రిపోర్ట్ పేర్కొంది.వైనా కోసం గూఢచర్యం చేస్తోందని అమెరికా నిఘా సంస్థలు అనుమానిస్తున్న మెగాస్పీడ్ ఎగ్జిక్యూటివ్ ఆలిస్ హువాంగ్‌తో మాజీ సీఈవో జెన్సెన్‌కు సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై నవంబర్ 8న ఉద్యోగులకు పంపిన మెమోలో తాను తన భార్యకు నమ్మకద్రోహం చేశానని హువాంగ్ అంగీకరించారు. ఆ తర్వాత నేరుగా ఆయనకు రిపోర్ట్ చేసే ఎన్విడియా హెల్త్‌కేర్ వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో పాటు మరో ఉద్యోగినితో కూడా ఆయనకు వివాహేతర సంబంధాలు ఉన్నట్లు ప్రచారం చేయడంతో నవంబర్ 12న హువాంగ్ ఎన్విడియా ప్రెసిడెంట్, సీఈఓ, బోర్డు మెంబర్ పదవులకు తక్షణమే రాజీనామా చేశారు.

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారు

తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల తీరుపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సైతం రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ వెనుక నౌకర్ల మాదిరిగా పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గతంలో అమిత్ షా కాళ్లకు మొక్కడం, ఆయన చెప్పులు మోయడం వంటి చర్యలను గుర్తుచేస్తూ, ఇది అత్యంత సిగ్గుచేటైన, అనుచితమైన ప్రవర్తన అని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఈ రెండు జాతీయ పార్టీలు ఏనాడూ గౌరవించలేవని ఆయన స్పష్టం చేశారు. కాగా, రాహుల్ గాంధీ బైక్ వెనుక తాను పరిగెత్తడంపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టత ఇచ్చారు. తాను కూడా బైక్‌పైనే వెళుతున్న క్రమంలో వాహనం స్కిడ్ అయ్యిందని, రాహుల్ గాంధీ తనను గమనించి పక్కకు పిలిచారని తెలిపారు. తాను శారీరకంగా ఫిట్‌గా ఉన్నందునే పక్కనే పరిగె

జిల్లావ్యాప్తంగా నాకాబంది

నేరాల నియంత్రణకు వాహ న తనిఖీలు
మహారాష్ట్ర సరిహద్దులు, పట్టణాల్లో ప్రత్యేక నిఘా
డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్య లు
అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల తనిఖీలు
20 పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది
ప్రత్యేకంగా 25 చెక్పోస్టుల ఏర్పాటు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)
జిల్లాలో చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, అక్రమ రవాణా లను అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వ ర్యంలో శనివారం జిల్లావ్యా ప్తంగా సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు నాకాబంది నిర్వహించారు.మహారాష్ట్ర



సరిహద్దు ప్రాంతాలు, ప్రధా న రహదారులు, పట్టణాల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తని ఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రై వ్ చేస్తూ, నంబర్ ప్లేట్ లే కుండా, సరైన పత్రాలు లే కుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నా రు.జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ స్వయంగా ఆదిలాబాద్ పట్టణంలోని సీసీఐ క్రాస్ రో డ్ వద్ద, రిమ్స్ వద్ద గల చెక్ పోస్టులను పరిశీలించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, టూ టౌ న్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వ ర్లు, పోలీస్ అధికారులు, సి బ్బంది పాల్గొన్నారు.

యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే మా ధ్యేయం...

ఎల్కపల్లి గ్రామంలో వాలీబాల్ కిట్లు పంపిణీ..

బెజ్జూర్ (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంత యువతను క్రీడల వైపు ప్రోత్సహించి, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంచడమే తమ ధ్యేయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గ్రామ యువకులకు వాలీబాల్ కిట్లు, నెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ యువత సెల్ఫోన్లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ఎల్కపల్లి యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. వాలీబాల్ కిట్లు అందజేయడంతో గ్రామ యువకులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడా సామగ్రి అందించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుమ్ముల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అమీర్ఒద్దీన్, జంగిటి మల్లేష్, దుర్గం తిరుపతి, ప్రవీణ్, రమేష్, గుర్లే మల్లేష్తో పాటు గ్రామ క్రీడాకారులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికలు విడుదల

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

మంచిర్యాల, 15,నవంబర్ (ప్రజాజ్యోతి):
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



చెకుముకి సైన్స్ సంబరాలు–2026కు సంబంధించిన గోడపత్రిక లను ఆదివారం స్థానిక జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లా సైన్స్ అధికారి జి. రాజగోపాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 18వ తేదీన చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ పరీక్ష పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వివిధ దశల్లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులందరూ పరీక్షలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి, అభిరుచి పెరగడంతో పాటు ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ ఆలోచనా విధానం అలవడుతుందని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగిన వ్యక్తులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కొట్టే రాజన్న, కన్వీనర్ ఎడ్ల కిష్టయ్య, చెకుముకి కన్వీనర్ గంగిపల్లి రాజేశం, జిల్లా గౌరవ అధ్యక్షులు రాందాస్, రంగు రాజేశం, ఉపాధ్యాయులు సదయ్య, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కులు, ఆత్మ గౌరవం కోసం పోరాడిన మ హనీయుడు భగవాన్ బిర్సా ముండా

గుర్తింపునకు నోచుకోని గిరి జన స్వాతంత్ర్య సమరయో ధుల చరిత్రను వెలుగులోకి తీసుకురావాలి
ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్
గిరిజన ప్రాంతాల సమగ్ర అ భివృద్ధికి అన్ని శాఖలు సమ న్వయంతో పనిచేయాలి
జిల్లా కలెక్టర్ రాజర్షి షా
గిరిజన ఆవాసాలకు ప్రభు త్వ సేవలను చేరువ చేసేం దుకు బహుళ ప్రయోజన కేంద్రాలు
ఐటీడీఏ పీఓ మంద మక రందు

ఆదిలాబాద్ బ్యూరో,
నవంబర్ 15,(ప్రజా జ్యోతి):
భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజనుల హక్కు లు, ఆత్మగౌరవం, భూమి, అడవి, సంస్కృతి పరిరక్షణ కోసం అలుపెరు గని పోరా టం చేసిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా 15 1వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివా రం ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూరు కేబీ కాంప్లెక్స్లో జ నజాతి



గౌరవ దివస్ వేడుక లను ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన పార్ల మెంట్ సభ్యులు గోడం నగే ష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మం



ద మకరందు భగవాన్ బి ర్సా ముండా చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళుల ర్పించారు.

గుర్తింపునకు నోచుకోని గి రిజన స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను వెలుగు లోకి తీసు కురావాలి: ఆదిలాబాద్ ఎంపీ నగేష్

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మా ట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం వత్సరాలు గడిచిన ప్పటికీ స్వాతంత్ర్య పోరాటంలో కీల క పాత్ర పోషించిన ఎంతో మంది గిరిజన మహనీయు ల చరిత్రలు, వారి త్యాగాలు సరైన గుర్తింపునకు నోచుకో లేదని పేర్కొన్నారు. అటు వంటి వీరుల చరిత్రను వెలు గులోకి తీసుకువచ్చి భావి తరాలకు తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు. భ గవాన్ బిర్సా ముండా వంటి మహానాయకులు బ్రిటిష్ పా లనకు వ్యతిరేకంగా పోరాడ టమే కాకుండా గిరిజనుల భూమి, హక్కులు, సంస్కృ తి, ఆత్మగౌరవ పరిరక్షణ కో సం ఉద్యమాలు నిర్వహిం చారని గుర్తుచేశారు. వారి పోరాటాలు, త్యాగాలను దేశ ప్రజలకు తెలియజేసేం దుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గిరిజ న స్వాతంత్ర్య సమరయో ధుల సేవలకు తగిన గుర్తిం పు కల్పిస్తూ, భగవాన్ బి ర్సా ముండా జయంతి అ యిన నవంబర్ 15వ తేదీని జనజాతి గౌరవ దివస్గా ప్ర కటించిందన్నారు. తద్వారా గిరిజనుల చరిత్ర, సంస్కృ తి, సంప్రదాయా లకు దేశ వ్యాప్తంగా గౌరవం లభిస్తోం దని తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల్లో తాగునీ రు, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం, పౌష్టికాహారం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చే పడుతున్నాయని తెలిపా రు. మారుమూల



గిరిజన గ్రామాలకు సైతం విద్యుత్, రహదారులు, ఇతర సదు పాయాలు కల్పిస్తూ గిరిజన కుటుంబాల జీవన ప్రమా ణాలను మెరుగుపరిచేందు కు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరిం చారు.

పీఎం జన్మన్ పథకంతో మా రుమూల గిరిజన గ్రామాల కు అభివృద్ధి ఫలాలు

ప్రత్యేకంగా వెనుకబడిన గిరి జన తెగల (పివిటిజి) ల అ భివృద్ధి కోసం కేంద్ర ప్రభు త్వం పీఎం జన్మాన్ (పిఎం– జన్మాన్) కార్యక్రమాన్ని అ మలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు గృహాలు, తా గునీరు, రహదారులు, వి ద్యుత్, విద్య, వైద్యం, పౌష్టి కాహారం వంటి ప్రాథమిక స దుపాయాలు కల్పించేందు కు ప్రత్యేక కార్యాచరణ చేప డుతున్నట్లు తెలిపారు. గిరి జనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి స్తూ, ప్రభుత్వ సంక్షేమ పథ కాలను అర్హులైన ప్రతి గిరి జన కుటుంబానికి చేరవేసిన ప్పుడే గిరిజన ప్రాంతాల స మగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని ఎంపీ పేర్కొన్నారు.

గిరిజన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, పోరా ట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి
జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా జీవితం, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమని తెలిపారు. గిరి జన స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలు, వారి పోరా ట చరిత్రను విద్యార్థులు, యువతకు తెలియజేయా లని సూచించారు.భగవాన్ బిర్సా ముండా నాయకత్వం లో జరిగిన ఉల్గులాన్ (మ హా తిరుగుబాటు) ఉద్య మం బ్రిటిష్ పాలనకు, గిరి జనులపై జరిగిన దోపిడీకి వ్యతిరేకంగా సాగిన గొప్ప పోరాటమని పేర్కొన్నారు. గిరిజనుల జీవనాధారమైన జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి) పరిరక్షణ కో సం ఆయన చేసిన కృషిని స్మరించుకోవాలని తెలిపా రు.

మూఢనమ్మకాలు, మాదక ద్రవ్యాల నివారణపై అవగా హన కల్పించాలి

గిరిజన ప్రాంతాల సమగ్ర అ భివృద్ధికి అన్ని ప్రభుత్వ శా ఖలు సమన్వయంతో పనిష చేయాలని కలెక్టర్ సూచిం చారు. సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న మూఢన మ్మకాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల క లిగే అనర్థాలపై ముఖ్యంగా యువతలో విస్తృత అవగా హన కల్పించాలన్నారు. ఇం దుకోసం అన్ని శాఖల అధి కారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని ఆదేశించారు. చిన్న పి ల్లలు, గర్భిణీలు, బాలింతల కు ప్రభుత్వపరంగా ఉచిత వైద్య, సేవలు, విద్య, పౌష్టి కాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఐటీడీఏ పరిధిలో ఖాళీ గా ఉన్న అంగన్వాడీ టీచ ర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించి త్వరలో నియా మక ప్రక్రియ పూర్తి చేయను న్నట్లు తెలిపారు.

190 గిరిజన ఆవాసాలకు తాగునీటి సౌకర్యం

గిరిజన ప్రాంతాల్లోని మొత్తం 190 ఆవాసాలకు గాను ఇ ప్పటికే సుమారు 150





ఆవా సాలకు తాగునీటి కనెక్టివిటీ కల్పించామని, మిగిలిన 40 ఆవాసాలకు కూడా జల్ జీ వన్ మిషన్, పీఎంజీఎస్వై పథకాల ద్వారా త్వరలో తా గునీటి సౌకర్యం కల్పించేం దుకు చర్యలు తీసుకుం టున్నట్లు వివరించారు.

యువతకు నైపుణ్య శిక్షణ – ఉపాధి అవకాశాలు

గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వైటీసీ (వై టిసి) కేంద్రాల ద్వారా పోలీస్ కానిస్టేబుల్, సబ్ఇన్స్పెక్టర్ (ఎస్ ఐ) ఉద్యోగాలతో పాటుకంప్యూ టర్, ప్లంబింగ్ తదితర రం గాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని హై దరాబాద్, కరీంనగర్, నిజా మాబాద్ వంటి నగరాల్లో ఉ ద్యోగాలు పొందేలా కృషి చే యాలని సూచించారు. అ లాగే పీవీపీటీ, ఏపీవోపీ వీ టీ సమావేశాల ద్వారా గిరి జన ప్రాంతాల్లోని సమస్య లు, ప్రజల అవసరాలు, అం దుబాటులో ఉన్న వనరు లు, అభివృద్ధి అవకాశాల ను గుర్తించి పకడ్బందీ కా ర్యాచరణ ప్రణాళికలు రూ పొందిస్తున్నట్లు తెలిపారు.
గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థా యిలో అందేలా, విద్య, వై ద్యం, మౌలిక వసతులు, ఉ పాధి రంగాల్లో అభివృద్ధి సా ధించేలా అన్ని శాఖలు బా ధ్యతతో పనిచే యాలని కలె క్టర్ సూచించారు.

బహుళ ప్రయోజన కేంద్రాల ద్వారా గిరిజన ఆవాసాలకు ప్రభు త్వ సేవలు
ఐటీడీఏ పీఓ మంద మకరం దు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు మాట్లాడు తూ, గిరిజన ప్రాంతాల్లోని పీవీటీజీ ఆవాసాల ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ ప థకాలను మరింత చేరువ చే యాలనే లక్ష్యంతో బహుళ ప్రయోజన కేంద్రాల (మల్టి–పర్పస్ సెంటర్స్) ఏర్పాటు కు ప్రత్యేక కార్యాచరణ ప్ర ణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్, పంచాయతీ సంక్షేమం, వై ద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల అ ధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు అందించాల్సిన సే వలు, నిర్వహించా ల్సిన కా ర్యక్రమాలపై నిర్దిష్ట షెడ్యూ ల్ ప్రకారం ప్రణాళికలు సి ద్ధం చేయాలని సూచించా రు.సంబంధిత శాఖలు రూపొందించిన ముసాయి దా కార్యాచరణ ప్రణాళిక లను జిల్లా కలెక్టర్ సమీక్షకు సమర్పించి, ఆమోదం అ నంతరం బహుళ ప్రయోజన కేంద్రాలను అధికారికంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కేంద్రాల ద్వారా ఐటీడీ ఏ, గ్రామపంచా యతీ, వైద్య ఆరోగ్య శాఖ తదితర ప్ర భుత్వ శాఖల సేవలను నే రుగా గిరిజన ఆవాసాల ప్ర జలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నా రు. ప్రజలు ప్రభుత్వ సేవ లు, సంక్షేమ పథకాల కోసం ప్రతిసారీ కార్యాల యాలకు వెళ్లాల్సిన అవసరం లేకుం డా వారి ఆవాసాల వద్దనే సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ మని వివరించారు.

ఆశ్రమ పాఠశాలలు, గురు కులాల్లో 15 రోజుల పాటు జనజాతి గౌరవ దివస్ వే డుకలు

గిరిజన స్వాతంత్ర్య సమర యోధుల చరిత్ర, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని భావిత రా లకు తెలియజేయడంతో పాటు విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు నవం బర్ 1 నుంచి 15వ తేదీ వ రకు గిరిజన ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలలు, గురు కులాలు, ఇతర విద్యాసం స్థల్లో జనజాతి గౌరవ దివస్ వేడుకలను నిర్వహిస్తున్న ట్లు పీఓ తెలిపారు.ఈ సం దర్భంగా విద్యార్థులకు క్వి జ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గి రిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతం త్ర్య పోరాటంలో గిరిజన వీరుల పాత్రను వివరిస్తున్న ట్లు తెలిపారు.

ఐటీడీఏ పరిధిలో విద్యా సంస్థల అభివృద్ధి

ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 144 ఆ శ్రమ పాఠశాలలు, 28 గురు కులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు (ఈఎంఆర్ఎస్), 925 ప్రా థమిక పాఠశాలలు పని చే స్తున్నాయని వివరించారు. వీటితో పాటు ప్రస్తుతం 18 మల్టీ పర్పస్ కేంద్రాలు ప్రజ లకు సేవలు అందిస్తున్నా యని తెలిపారు.ఈ విద్యా సంస్థల ద్వారా గిరిజన వి ద్యార్థులకు నాణ్యమైన వి ద్య, మెరుగైన వసతులు కల్పించేందుకు ఐటీడీఏ ప్రత్యేక చర్యలు చేపడు తోం దని పేర్కొన్నారు.

గిరిజన మహనీయుల ఆశయాలను కొనసాగిం చాలి

వీర సాగర్ ముండా, కొ మురం భీమ్, రాంజీ గోండు, తాండ్య మామ, అల్లూరి సీ తారామరాజు, రాణి గైది న్యూ వంటి ఎందరో గిరిజన వీరులు తమ హక్కులు, భూమి, అడవి, సంస్కృతి పరిరక్షణ కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, పోరాట ఫలితం గా గిరిజన ప్రాంతాలకు ప్ర త్యేక చట్టాలు, సంక్షేమ పథ కాలు అందుబాటు లోకి వ చ్చాయని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకో వాలి

గిరిజనుల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకాల తో పాటు సాధారణ ప్రజల కు అందుబాటులో ఉన్న ప్ర భుత్వ సంక్షేమ పథకాలను కూడా గిరిజనులు పూర్తిస్థా యిలో వినియోగించు కోవా లని పీఓ కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా 125 రోజుల పని కల్పన, పీఎం జన్మాన్, డీఏ–జేగువా (డిఎ జెజియుఎ) తదితర పథ కాల ద్వారా గిరిజన ప్రాం తాల్లో రహదారులు, భవనా లు, తాగునీరు, ఇతర మౌ లిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడు తోందని వివరించారు. అర్హు లైన ప్రతి గిరిజన కుటుంబా నికి ప్రభుత్వ పథకాలపై అ వగాహన కల్పించి, వాటి ప్ర యోజనాలు అందేలా అధి కారులు కృషి చేయాలని సూచించారు.భగవాన్ బి ర్సా ముండా, కొమురం భీ మ్ వంటి గిరిజన మహనీ యుల పోరాట స్ఫూర్తిని ఆ దర్శంగా తీసుకొని విద్య, ఆ రోగ్యం, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో గిరిజను లు ముందుకు సాగినప్పుడే వారి ఆశయాలకు నిజమైన నివాళి అర్పించిన ట్లవు తుం దని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

బ్రిటిష్ పాలకులను ఎదిరించిన వీరుడు బిర్సా ముండా: ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: డాక్టర్ అశోక్ మహుల్కర్

ఆసిఫాబాద్ , నవంబర్ 15 ప్రజా జ్యోతి:
బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గిరిజన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా అని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ అన్నారు. ఆదివారం వాంకిడిలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగ్పూర్ నుంచి హాజరైన బౌద్ధ మత గురువు భరద్వాజ్ భంతే ఆధ్వర్యంలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిన బిర్సా ముండా, గిరిజన సమాజంలో చైతన్యం తీసుకొచ్చారని



పేర్కొన్నారు. బిర్సాయిత్ మతాన్ని స్థాపించి గిరిజనుల్లో ఐక్యత, ఆత్మగౌరవ భావాలను పెంపొందించారని తెలిపారు. ఆయన పోరాటం బ్రిటిష్ పాలకులకు సవాలుగా మారిందన్నారు. బిర్సా ముండా ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి విజయ్ ఉప్రే, అంబేడ్కర్ సంఘం సెంటర్ కమిటీ ఉపాధ్యక్షుడు కొబ్రగడే విలాస్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు దుర్గం శ్యామ్రావు, రాజేశ్వర్, జాడే రమేష్ దొంగ్రే, ప్రకాష్ ఉప్రే, రాకేష్ దుర్గే, జాడే మారుతి, భీంరావు, సమతా సైనిక్ దళ్ మార్షల్స్ దుర్గం మనోజ్, సంతోష్, బుద్ధాజీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన

ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, అయిజ పట్టణానికి చెందిన ఉప్పరి పద్మమ్మ కీర్తిశేషులు ఉప్పరి చిన్నోనిపల్లె వెంకన్న ఆహ్వానం మేరకు ఆదివారం



అయిజ పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు రఘు వెడ్స్ మన్విత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు మరియు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,నాగర్ దొడ్డి వెంకట రాములు , మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.

అలంపూర్ నియోజకవర్గ మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
వడ్డేపల్లి మండలంలోని కొంకల మరియు బుడ్డమోర్సు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజే



శారు అదేవిధంగా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన వడ్డే శివరుద్ర కుమారుడు రాకేష్ వెడ్స్ మహాలక్ష్మి వివాహ వేడుకకు వారి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి మండలం బుడ్డమోర్సు గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు కుమారుడు పృథ్వీరాజ్ వెడ్స్ కవిత వివాహ వేడుకకు వారి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కొంకల గ్రామ సర్పంచ్ జ్యోతి వర్ధరాజు, ఉప సర్పంచ్ సంజీవ, బుడ్డమోర్సు మాజీ సర్పంచ్ వెంకటేష్, వడ్డే కిష్టప్ప, మస్కె నాగేష్, బిచుపల్లి మహేష్, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

_ బాసు హనుమంతు నాయుడు _

ఆలంపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)
గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో గోవిందు కుమారుడు శ్రీనివాసులు వెడ్స్ మాధురిల మరియు అయిజ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు నరసింహారెడ్డి కుమారుడు వినీత్ కుమార్ రెడ్డి వెడ్స్ శాన్విక ల వివాహ వేడుకల్లో



పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు వీరి వెంట,జయసింహ రెడ్డి, ఎస్.రామ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి,బాసు గోపాల్, శేఖర్ నాయుడు,కంగారు తిమ్మప్ప, రొల్లి కృష్ణ,మద్దిలేటి,బాసు బొజ్జయ్య నాయుడు,హరి,గురు,నరసింహులు,వినయ్,రాము,రమేష్,తిమ్మప్ప,రాముడు, వీరేష్,మల్లికార్జున్,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

క్రీడాకారులు కందనూలు జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి

నగర్ కర్నూల్ : సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)
జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలో జిల్లా అథ్లెటి క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నిక లు నిర్వహించారు.ఈ ఎన్నికలకు జిల్లా నలుమూ లలనుంచి భారీసంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహం గా పాల్గొన్నారు.ఈ ఎన్నికలను మున్సిపల్ చైర్మన్ తీగల సునీప్రకుమార్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీంద్ర కుమార్ మాట్లాడుతూ నగర్ కర్నూల్ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకా రులకు కొదవ లేదని,నిరంతర సాధనతో క్రీడాకారు లు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.క్రీ డాకారులకు మంచివేదిక కల్పించేందుకు అథ్లెటిక్స్ అసోసియేషన్ నిరంతర కృషిచేస్తోం దని,క్రమశిక్షణ పట్టుదలతో సాధన చేస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థా యిలో రాణించవచ్చు న్నారు.ఈ కార్యక్రమంలో అ థ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు,ఫిజికల్ డైరెక్ట ర్లు,కోచ్‌లు,పీఈటీలు,క్రీడాక ారుల తల్లిదండ్రులు, క్రీడాభిమా నులు పాల్గొన్నారు.



గ్రామస్తుల సహకారంతో చెరువుకు నీళ్లు మళ్లింపు

- ఊరు మీది డబ్బులు 11 లక్షల నిధుల ఖర్చుతోరెండు మోటారు పంపు చెట్టు పైపులైన్లు కొనుగోలు
- కిలోమీటర్ మేర ఆరిన్సుల పైపులైన్ ద్వారా గ్రామ పెద్ద చెరువుకు నీళ్లు ఎత్తిపోత
- మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో రెండు ట్రాన్స్ఫారాలు
- ఈ నీళ్ల ఉధృతికి ఓపెన్ మురుగు నీటి కాలువ శుభ్రం

నర్వ నవంబర్ 15 ప్రజాజ్యోతి
వెంకట్ గల్ల ఆంజనేయులు రిపోర్టర్
నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామం లో గత పదిలుగా ఊరు మీద కళ్ళు దుకాణం, మద్యం బెల్ట్ షాపుల నుండి ఉసులైన 5 లక్షల రైతుల ద్వారా ఉసులైన మూడు లక్షలు, మొత్తం 11 లక్షలు డబ్బులతో గ్రామస్తులంతా ఏకస్తులై రాబోయే ఎల్నినో జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామ పెద్ద చెరువును నింపుకోవాలనే ఆలోచనతో ఊరుకు పై భాగంలో ఉన్న సంఘం బండ సాగునీటి కాలువ నుండి పారుతున్న నీటి కి మోటర్లు అమర్చి కిలోమీటర్ మిరా ఆరించులం పైపులైను వేసి అక్కడి నుండి గ్రామం లోని ఓపెన్ డ్రైనేజీ కాల్వల ద్వారా గ్రామ పెద్ద చెరువులో నీకి నీటిని మళ్ళించారు, దీంతో గ్రామములోని 30 40 ఏళ్లుగా మురికి మడుగులుగా వాడల్లోని కాలువల సహితం ఈ నీటి ఉధృతికి మురుగునీటి గుంటలన్ని శుభ్రంగా ఏర్పడి చెరువులోనికి వెళ్లింది,





దీంతో గ్రామ ప్రజలు దళిత కాలనీవాసులు ఈ డ్రైనేజీల మురుగు దుర్గంధపు వాసన నుండి కాస్త ఊపిరి పీల్చు ఉన్నంతగా అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఈ నీటితో పెద్ద చెరువును నింపుకుంటే ఆ ప్రాంతంలోని వ్యవసాయ బోర్లకు గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశం ఉందని ఆలోచన తో గ్రామం మీని డబ్బులు అన్ని ఖర్చుపెట్టి ఈ నీటిని చెరువులోనికి మళ్ళించామని గ్రామ సర్పంచ్ లింగమ్మలందకాడి మన్యం,





కాంగ్రెస్ మండల పార్టీ శ్రీశైలం అధ్యక్షులు నెట్టెంపాడు వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్కే మహేష్, నాయకులు గోలుబండ వెంకటేష్ తో పాటు గ్రామస్తులు తదితరులు తెలిపారు, ఈ విషయాన్ని మంత్రి గారితో విన్నవించగా ఆయన సహకారంతో రెండు ట్రాన్స్ఫారాలను మంత్రి వాకిటి శ్రీహరి అందజేసి మాకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

విజయవంతమైన తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

-విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
-మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్

నగర్ కర్నూల్ : నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రా ణించాలాలి మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కు మార్ అన్నారు.ఆది వారం తైక్వాండో విద్యార్థుల కు హౌసింగ్ బోర్డ్ వాసవి డిగ్రీ కాలేజ్ మైదానంలో 38 మంది తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా 12 ఏ ల్లో బెల్ట్స్,2 ఎల్లో వన్,4 గ్రీన్ బెల్ట్,17 బ్లూ బెల్ట్స్ మరియు ద్రువపత్రాలను విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ సునేంద్ర కుమార్ చేతులమీదుగా అందజే శారు.ఈసందర్భంగా చైర్మన్ సునీంద్రకుమార్ మా ట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో నేర్చుకుంటే ఆ రోగ్యంగా,దృఢంగా,శక్తివంతంగా చదువులో చురు కుగా రాణిస్తారని,అదేవి దంగా అమ్మాయిలు తన కు తాను రక్షించు కోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసర



మని ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకో వాలని అన్నారు.
అనంతరం డాక్టర్. రమేష్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో నేర్చుకోవ డంవల్ల చెడు అలవాట్లకు, మొబైల్ ఫోన్లకు దూ రంగా ఉండటం జరుగుతుంది ప్రతి ఒక్కరూ క్రీడ

లు,తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాల న్నారు. ఆరో వార్డు కౌన్సిలర్ మక్కపల్లి శ్రీనివాసులు మా ట్లాడుతూ విద్యార్థులు జిల్లా,రాష్ట్రస్థాయిలో నాగ ర్ కర్నూల్ కు మంచి గుర్తింపు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో అధ్యక్షుడు డాక్టర్.తెప్ప శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి,విద్యార్థుల త ల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్టీ మారని నిబద్ధత గల సీనియర్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ కు బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి.

ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్.

వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 15: కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో సేవలందిస్తున్న సీనియర్ నాయకుడు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ కు బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీని వీడకుండా, పార్టీ మారని నిబద్ధత కలిగిన సీనియర్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, బీసీల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి. ఇలాంటి సీనియర్ నాయకుడి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలని ఆయన అన్నారు. బీసీ కోటా కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించి సముచిత గుర్తింపు ఇవ్వాలని ముదిరాజ్ బిడ్డగా, కాంగ్రెస్ కార్యకర్తగా కోరుతున్నానని తెలిపారు. పార్టీ మారని నాయకుడికి పదవి ఇస్తే పార్టీకి విధేయతగా పనిచేసే కార్యకర్తలకు భరోసా ఇచ్చినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో సంజీవ్ ముదిరాజ్ కు సముచిత గౌరవం దక్కేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో ముదిరాజులే ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని అన్ని నియోజక వర్గాల్లో ఒక



పార్టీ గెలుపు ఓటముల నిర్ణయాలు వారి చేతుల్లోనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

నేడు మహమ్మదాబాద్ మండలానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాక

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

మహమ్మదాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. చౌదర్పల్లి పెద్ద తండా గ్రామ పంచాయతీల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో అంగన్వాడీ భవన నిర్మాణం మహిళా సమాఖ్య భవనం పాఠశాలలకు కాంపౌండ్ వాల్ పారిశుద్య నిర్వహణకు మరుగుదొడ్ల నిర్మాణం,సీసీ రోడ్ల ఏర్పాటు వంటి



పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పెన్షన్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని భావిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నేడు మహమ్మదాబాద్ మండలానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యం లో కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌదర్పల్లి సర్పంచ్ సుంకిరెడ్డి అనూష సతీష్ రెడ్డి కోరారు.

అరుణాచల గిరిప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సు

-డిపో మేనేజర్ యాదయ్య

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)
కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ డిపో నుండి భక్తుల సౌకర్యార్థం అరుణా చల గిరిప్రదక్షిణకు నాగర్ కర్నూల్ డిపో నుండి ప్ర త్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలి పారు.ఈ ప్రత్యేక బస్సు ఈ నెల 22 (ఆదివారం) సాయంత్రం 7:00 గంటలకు నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ నుండి బయలుదేరి మార్గమధ్యంలో కాణి పాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం మ రియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 23న, (సోమవారం) రాత్రికి అరుణాచలం చేరుకొని,24 వ తేది మంగళవారం– పౌర్ణమి రోజున పవిత్ర గిరి ప్రదక్షిణ అనంతరము సాయంత్రం అరుణాచలం నుండి తిరుగు ప్రయాణం 25న,బుధవారం ఉద యం నాగర్ కర్నూల్ చేరుకొంటుం దని అన్నారు. టికెట్ చార్జీలు పెద్దలకు 3,600,పిల్లలకు,2,400 రూపాయలు నిర్ణంచడం జరిగిందన్నారు.అడ్వాన్స్ రిజర్వేషన్ కు 9959226288– 9885042895– 9640423165– 94904 11591 నెంబర్లలో సం ప్రదించాలని అన్నారు.



విజయవంతంగా కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం

నాగర్ కర్నూల్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో)
వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై వారు సంయుక్తంగా నిర్వహి





స్తున్నఉచిత కంటి పొర శాస్త్ర చికిత్స శిబిరం రెండవ రోజు విజయవం తంగా కొనసాగుతుంది.c ఈ శిబిరాన్ని అనూష ప్రాజెక్ట్స్ ప్రవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ జలంధర్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి ఉచిత కంటి వైద్యం కొరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల ఏర్పాట్లు చేయాలని సూచించారు
ఈ యొక్క అవకాశాన్ని అచ్చంపేటనియోజకవర్గంలోని వంగూరు మండలం తో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క్యామా మల్లయ్య శంకర నేత్రాలయ డాక్టర్లు మరియు సురేష్ రెడ్డి రేణయ్య తరుణ్ రెడ్డి కృష్ణ రామాంజనేయులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

ఉద్యోగుల సేవలు సమాజ అభివృద్ధికి కీలకం

- నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులను గుర్తించి గౌరవించడం అభినందనీయం: ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):
మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ మెవా జిల్లా మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు



అంకితభావంతో సేవలందించే ఉద్యోగుల కృషిని గుర్తించి, వారిని అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లో మరింత బాధ్యత, సేవాభావం, కార్యదక్షత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.
కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆల్ మెవా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. అయ్యూబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఖాదర్, కమిటీ సభ్యులు, నిర్వాహకులను మిథున్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అవార్డులు అందుకున్న ఉత్తమ ఉద్యోగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టీజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, మంజూర్ అలీ, సిరాజ్ ఖాన్, ముక్తార్, ఖాజా మొయినుద్దీన్, హస్నొద్దీన్, ఖాదర్, కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. కలీమ్, చందు యాదవ్, అబ్రార్ హుస్సేన్, మాజర్ ఖాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్

- నూతన వధూవరులకు ఆశీస్సులు.. ఆత్మీయులతో నాయకుల మమేకం

మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):
మహబూబ్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన పలు శుభకార్యాల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ



ఆత్మీయ కార్యక్రమాల్లో పాల్గొని బంధుమిత్రులు, అభిమానులను ఆప్యాయంగా పలకరించారు.
ప్రజా జీవితంలో రాజకీయ కార్యకలాపాలతో పాటు సామాజిక, కుటుంబ శుభకార్యాల్లోనూ నాయకులు భాగస్వాములు కావడం ద్వారా ప్రజలతో ఆత్మీయ సంబంధాలు మరింత బలపడతాయని ఈ పర్యటన చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ ఎం.ఏ. కలీమ్, బురెమోని చందు యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిలువేరు ఉప్పలయ్య పెద్దగోని ఎల్ల గౌడ్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి

పేదలు, నిస్సహాయులకు ఆండగా నిలవడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ధ్యేయం
చైర్మన్ పరుపాటి శ్రీనివాస్రెడ్డి

రాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి:
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు చిలువేరు ఉప్పలయ్య మరియు పెద్దగోని ఎల్లగౌడ్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, అదివారం వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు దేశాలతో పరామర్శించి, ఒక్కొక్కరికి ఫౌండేషన్ తరపున 3,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్



పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు చేగురి మల్లేష్, అనిరెడ్డి యాకుబ్ రెడ్డి,పెండోట శ్రావణి శివకుమార్ బోరిగాం భాస్కర్, కైతోజు వరలక్షి సోమేయ్య బిటుకూరి మల్లేష్, బుర్రి మంజుల, మాచర్ల రమేష్, చిలువేరు అంజయ్య, తాళ్లపెల్లి రమేష్,పెండోట శ్రీనివాస్ పెద్దగాని భాస్కర్ దుండి రాములు, చిలువేరు ఎల్లగౌడ్, గుత్తి కుమార్, బెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారూ.

27న ఉచిత ఉపకరణాల పంపిణీ శిబిరం

భీమదేవరపల్లి నవంబర్ 15 ప్రజా జ్యోతి :
వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు అందించేందుకు ఈ నెల 27న భీమదేవరపల్లి మండలంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 10



గంటలకు శిబిరం ప్రారంభం కానుంది. అలింకో సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద నిర్వహించే ఈ శిబిరంలో అర్హులకు మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు, చేతికర్రలు, కళ్లద్దాలు తదితర ఉపకరణాలను ఉచితంగా అందించనున్నారు. 80 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారికి విద్యుత్తుతో నడిచే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేయనున్నారు. గ్రామాల్లోని అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు సమాచారం అందించి శిబిరానికి వచ్చేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాప్రతినిధులు, నాయకులకు సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు రాయపర్తి మండలానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాక

లబ్ధిదారులకు చేయుత పింఛన్ల పంపిణీ ఎంపీడీవో శ్రీనివాస్

రాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు చేయుట పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ16.11.2026, సోమవారం ఉదయం 10:30 గంటలకు రాయపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 'చేయూత పింఛన్ల పంపిణీ' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలుమామిడాల యశస్విని రెడ్డి విచ్చేసి, వారి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొంటారు. కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ సమయానికి విచ్చేసి, ఈ కార్యక్రమ మును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మల్లారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

పంచాయతీ, మహిళా సంఘాల భవనాలు ప్రారంభం.. కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

హసన్పర్తి,నవంబరు15(ప్రజాజ్యోతి):
హసన్పర్తి మండలం మల్లారెడ్డిపల్లిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం



గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రామంలో



నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, మహిళా సంఘాల సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి సీతక్క

ఇస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాల ద్వారా వారికి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. వృద్ధులు, దివ్యాంగులు, పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొత్తగా చేయూత పింఛన్లు మంజూరైన వారికి పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: ఎంపీ కడియం కావ్య

మల్లారెడ్డిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో పేదలు, బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేయడం ప్రభుత్వ ప్రజాసంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తన వంతు సహకారం



అందిస్తానని హామీ ఇచ్చారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మల్లారెడ్డిపల్లిలో నూతన భవనాల ప్రారంభం గ్రామాభివృద్ధిలో మరో ముందడుగని పేర్కొన్నారు. పంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు పరిపాలనా సేవలు సులభంగా అందుతాయని, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు.

మహిళా సంఘాల భవనం ద్వారా సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలు, గ్రామాలు ప్రగతి సాధిస్తాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, చేయూత పింఛన్లు వంటి పథకాలతో పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. కొత్తగా పింఛన్లు పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మల్లారెడ్డిపల్లికి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గాజు



కృష్ణవేణి యుగేందర్ యాదవ్, జిల్లా, నియోజక వర్గ స్థాయి నాయకులు, వివిధ సంస్థల అధ్యక్షులు, మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు, పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్

మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆదేశాలతో నడవలేని స్థితిలో ఉన్నవారికి వీల్చైర్లు అందజేత
ఏల సుందర్ సేవా స్ఫూర్తికి అభినందనలు

దేవరుప్పుల, నవంబర్ 15(ప్రజాజ్యోతి):
ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన తొలుపునూరి యాకయ్య కుమారుడు సిద్ధు, అదే ప్రాంతానికి చెందిన జోగు మైసయ్యకు ఆదివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ స్వయంగా వీటిని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.చిన్నతనం నుంచి అంగవైకల్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న సిద్ధుతో పాటు జోగు మైసయ్యకు వీల్చైర్లు అందించడం ద్వారా వారి కదలికలకు కొంతమేర వెసులుబాటు కల్పించారు. దివ్యాంగుల కష్టాలను గుర్తించి, వారికి అవసర మైన సహాయాన్ని అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

సేవే లక్ష్యంగా.. మానవత్వమే మార్గంగా!

స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా ఆపన్నులకు అండగా నిలుస్తూ, సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న ఏల సుందర్పై బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు కురిపించారు. కష్టాల్లో ఉన్నవారికి సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్న ట్రస్ట్ సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. సుందర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ఏల సుందర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, తన సేవా కార్యక్రమాలతో ఎంతోమందికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తోటకూరి కిష్టయ్య, తోటకూరి రామచంద్రు, రెడ్డిరాజుల అబ్బసాయిలు, అలకుంట్ల వెంకన్న, నీలారపు పెద్ద వెంకన్న, పలుసం నరసింహులు, అలకుంట్ల మహేష్, దూలం నరేష్, దుంపల సంపత్, ఓర్సు బలయ్య, కారుపోతుల వెంకన్న, రాసాల చరణ్ సాయి, పర్రెపాటి యాకస్వామి, అలకుంట్ల మల్లయ్య, అలకుంట్ల సందీప్, భాషిపాక కరుణాకర్, ఉప్పుల సామ్రాట్, అలకుంట్ల సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

షైన్ స్కాలర్షిప్ టెస్ట్కు అనూహ్య స్పందన..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
షైన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన షైన్ స్కాలర్షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ కు విశేష స్పందన లభించింది. ఈ పరీక్షకు దాదాపు 2,140 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడంతో పరీక్షా కేంద్రం సందడిగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాలల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ స్కాలర్షిప్ పరీక్షను నిర్వహించినట్లు పరీక్షకు ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడం ఆనందంగా ఉందని, పరీక్షలో పాల్గొన్న విద్యార్థులతో పాటు వారికి సహకరించిన తల్లిదండ్రులకు షైన్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే షైన్ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ విద్యార్థుల అభివృద్ధి కోసం మరిన్ని విద్యా కార్యక్రమాలు చేపడతామని కళాశాల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.



నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ

న్యూమోనియా లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యం అందించాలి
వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్

పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ సూచించారు. ఈ నెల 15



నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న నవజాత శిశు సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని, శిశువును వెచ్చగా ఉంచడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని సూచించారు. ఇదిలా ఉండగా, నవజాత శిశువులు, చిన్నారులు, వృద్ధుల్లో న్యూమోనియా వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. దగ్గు, జ్వరం, చలి వణుకు, కఫం, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయరాదన్నారు.ముఖ్యంగా చిన్నారుల్లో పాలు తాగకపోవడం, నీరసంగా ఉండటం, శ్వాస తీసుకునేటప్పుడు ఛాతి లోపలికి లాగబడటం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య చికిత్స అందించాలని సూచించారు. చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా న్యూమోనియా ముప్పును తగ్గించవచ్చన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే ప్రాణాపాయాన్ని నివారించవచ్చని, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ ఉదయ్ రాజ్ కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్

గణపురం ప్రజాజ్యోతి నవంబర్ 15
గణపురం మండలంలోని మేరపల్లి గ్రామానికి చెందిన బిల్లకంటి లత,గోపాల్రావు దంపతుల కుమారుడి వివాహ వేడుకకు పరశురాం



పల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు నవ్య,సాయి పవన్రావులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పెంట కిరణ్,పేరాల దేవేందర్రావు, అంకిల్ల తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

దేవరకొండ, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) :
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్



భవనంలో అధ్యక్షుడు ఎన్‌వీటీ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశ తొలి ప్రధానమంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకునేవారని పేర్కొన్నారు. బాలల సంక్షేమం, విద్య, వారి హక్కుల పరిరక్షణకు నెహ్రూ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, బత్తుల అమర్, రాపోలు నిరంజన్, తాళ్ల సురేష్,శ్రీనయ్య, కరాటే మాస్టర్ గోపి, మహేందర్, ఆదిత్య, శివాసంద్, శ్రీరామ్, సహర్షా రెడ్డి, రాజేందర్ తదితర క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన గాజుల సుకన్య శ్రీనివాస్

నల్లగొండ నవంబర్ 15: (ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్: తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా మరోసారి నూతనంగా నియమితులైన గాజుల సుకన్య శ్రీనివాస్ నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ



విప్ వేముల వీరేశంను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి, రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సాహం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల సుకన్య శ్రీనివాస్ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

నకిరేకల్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నల్లగొండ నవంబర్ 15:(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పింఛన్ కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ విప్, నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత

ఆలేరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ జాంగిర్ కూతురు వివాహ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత తన వంతు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య, ఉప సర్పంచ్ నికిత మహేందర్, వార్డు సభ్యులు మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రమేష్ సీనియర్ నాయకులు ఇస్తారి మల్లేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు



సోషల్ మీడియా ప్రభావంపై అవగాహన.. అనుబంధాల ప్రాధాన్యతపై చర్చ

కోదాడలో ఘనంగా 'ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ అండ్ రిలేషన్స్' కార్యక్రమం

కోదాడ టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో పాటు నిజ జీవితంలో మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాల ప్రాధాన్యతను చాటిచెప్పే ఉద్దేశంతో కోదాడ పట్టణంలో 'ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ అండ్ రిలేషన్స్' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.మాతంగి శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, నాయకులు భద్రం భద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారిందని, ముఖ్యంగా యువతలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పట్ల ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా, ప్రతిభను వెలికితీసేందుకు, సృజనాత్మకతను ప్రదర్శించేందుకు, సమాజానికి మంచి సందేశాలను అందించేందుకు వినియోగించుకోవాలని సూచించారు.అదే సమయంలో వర్చువల్ ప్రపంచంలో ఎంత సమయం గడిపినా, నిజ జీవితంలోని కుటుంబ బంధాలు, స్నేహ సంబంధాలు, ఆత్మీయతకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెరుగుతున్నప్పటికీ, మనుషుల మధ్య ప్రత్యక్ష అనుబంధాలు మరింత బలంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు, అద్దంకి పద్మ, హైమా, బోట్ల శ్రావణి, షేక్ ఫర్జానా, శాంతా, సైదా, హారిక, పొదిల శ్రీనివాస్,ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొని సందడి చేశారు.సోషల్ మీడియా వినియోగంతో పాటు నిజ జీవిత అనుబంధాల విలువను గుర్తుచేసిన ఈ కార్యక్రమం కోదాడ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఆర్భాట కార్యక్రమాలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శలు

నకిరేకల్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందక, సక్రమంగా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ఆర్భాట కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఫార్ములా ఈ-రేసింగ్ వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలను నిర్వహించి హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేశారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేస్తోందని విమర్శించారు. ఒకవైపు రాష్ట్రంలోని రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో సతమతమవుతుంటే, వారి సమస్యలను పరిష్కరించకుండా ఆర్భాట కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం అనుకరించేందుకు ప్రయత్నిస్తోందని, 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉంది' అని చిరుమర్తి లింగయ్య ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమం, సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్ల జాడేది

నెల రోజులు గడుస్తు ఉండడంతో రైతుల ఇబ్బందులు
దళారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
సిండికేట్ గా మారి అందని కాడికి దోచుకుంటున్న వ్యాపారులు
ప్రభుత్వ వైఖరిపై రైతుల ఆగ్రహం

ఆలేరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
రైతులు ఆరుకాలం పండించిన పంట చేతికి వచ్చి దాదాపు 45 రోజుల నుండి 2 నెలలు ఐతు న్నప్పటికీ పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు ఇంకా పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం అటు





ఐకెపి ఇటు సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుతుందని దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాము పండించిన పంటను దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు కుమ్మక్కై సిండికేట్ గా మారి తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కొలనుపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు ఐతున్నప్పటికీ ఇంతవరకు కాంటాలు కాకపోవడం బాధాకరం.

ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు

ఆలేరు మండలంలో ఐకెపి ,పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ఇంతవరకు ఒక ధాన్యం గింజ కూడా లారీల ద్వారా బయటికి వెళ్లలేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు అవుతున్న ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయాలని చెప్పడం లేదు. ఏలినీవో ప్రభావంతో వరి పంట సాగు పూర్తిగా తగ్గింది. అయినప్పటికీ అక్కడక్కడ నీళ్ల పంటకు సరిపడ ఉండడంతో పంట చేతికి వచ్చింది కానీ చేతికి వచ్చిన పంట కొనుగోలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు రైతులు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో ఇంతవరకు కాంటాలు పెట్టకపోవడం బాధాకరం. కొన్ని గ్రామాలలో అయితే కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించకపోవడం చాలా బాధాకరం. ప్రజా ప్రతినిధులు మాత్రం వడ్లు కొనుగోలు చేస్తున్నామని చెప్పి రిబ్బన్ కటింగ్ లకే పరిమితమై తున్నారు. ఇప్పటికైనా రైతుల గోస అర్థం చేసుకొని ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రారంభం అయిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసి పంపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రైతులు ఆవేదనతో అంటున్నారు.

20 రోజులు అయినా ధాన్యం కొనడం లేదు
రేగు చంద్రయ్య కొలనుపాక రైతు



గతంలో కంటే వ్యవసాయం తక్కువ సాగు చేశాను అయినప్పటికీ రెండు ఎకరాల 30 గుంటలు వరి పంట వేశాను నీళ్లు లేకపోయిన ప్పటికీ కింద మీద పడుతూ పంట చేతికి వచ్చేదాకా కష్టపడ్డాను. కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు అవుతున్నప్పటికీ మధ్యలో పది రోజుల కింద వచ్చి మ్యాచర్ చూసి 15 శాతం వచ్చింది. కొనుగోలు చేస్తామని చెప్పి అధికారులు ఇప్పుడు మళ్లీ చూసేసరికి 21 శాతం వచ్చిందని వడ్లు పక్కకు పెట్టారూ. అధికారులు తమ వద్దకు వచ్చి చూసిన పాపాన లేదు.

కిరాయి పరుదలతో ధాన్యం ఆరబోస్తున్న గంగారబోయిన జ్యోతి కొలనుపాక రైతు



మూడు ఎకరాలు వరి పంట వేశాను కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి ధాన్యం ఆరబోధం అనుకుంటే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పరదలు ఇవ్వకపో వడం తో కిరాయి పరుదలు తీసుకువచ్చి ధాన్యం ఆరబోస్తున్న రోజుకు ఒక పరదా 30 రూపాయలు అట్లా ఐదు పరదలు 150 అవుతుంది. ఇట్లా ఇంకా ఎన్ని రోజులు ఆరబోయాలో అర్థం కావడం లేదు. అధికారులు మాత్రం మ్యాచరూ వస్తలేదని చెప్తున్నారు. ఇప్పటికైనా పరదలు ఇవ్వాలని కోరుతున్నాం.

30 రోజులు అయిన ధాన్యం కొనడం లేదు
సిహెచ్ మల్లేష్ కొలనుపాక రైతు



ఆరు కాలం కష్టపడి పండించిన వరి పంట కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి 30 రోజులు ఐతోన్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదు. కొనుగోలు చేసిన నాటి నుండి వడ్లను కొనుగోలు చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు విని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చా కానీ ఇప్పటివరకు కొనుగోలు చేయలేదు. ఇప్పటికైనా మ్యాచర్ చూసి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న.

నకిరేకల్ శివాలయంలో 45 రోజుల పాటు శివ స్వాములకు అన్నప్రసాద వితరణ

నల్లగొండ నవంబర్ 15:(ప్రజా జ్యోతి ప్రతినిధి)
నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో శివ స్వాముల కోరిక మేరకు 45 రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీకారం చుట్టారు. తన సొంత



ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం శివ స్వాములతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నేటి నుంచి వరుసగా 45 రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం శివ స్వాములకు భిక్ష (అన్నప్రసాదం) అందించనున్నట్లు తెలిపారు. శివ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం తనకు సంతోషంగా ఉందని, అన్నప్రసాద కార్యక్రమం 45 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో బొజ్జ వేణుగోపాల్ పదవీ విరమణ అభినందన సభ

నల్లగొండ నవంబర్ 15: (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బొజ్జ



వేణుగోపాల్ పదవీ విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై వేణుగోపాల్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో బొజ్జ వేణుగోపాల్ అందించిన సేవలు, ఉపాధ్యాయ ఉద్యమంలో పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. విద్యారంగానికి, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేణుగోపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) :
అంగడిపేట ఎక్స్ రోడ్డు సమీపంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో



ఆదివారం గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓర్సు సత్యనారాయణ – రమణ దంపతుల మనుమరాళ్ల స్వామి, మౌనికల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు స్వామి, మౌనికలను ఆశీర్వదించారు. వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి, సీనియర్ నాయకులు తోటకూర పరమేష్, సర్పంచులు కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని, రాజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య, నాయకులు గణపురం సైదులు, గోలి గిరి, పోలె వెంకట్, బోడ నాగరాజు, కత్తుల రమేష్, మర్రి కృష్ణయ్య, లోకేష్ నాయక్, కోమిరె శ్రీరాములు, ఎర్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

22న జరిగే ఎర్రన్న సంతాప సభను జయప్రదం చేయండి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :
ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను ఈనెల 22న ఆదివారం మోపాల మండల కేంద్రంలో



నిర్వహిస్తున్నామని, సంతాప సభకు అధిక సంఖ్యలో రైతు కూలీలు ప్రజలు హాజరుకావాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవన్ లో ఎర్రన్న సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంతాప సభకు ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతున్నారని అన్నారు. అగ్గు ఎర్రన్న బతికున్నంత కాలం రైతాంగ ఉద్యమాలలో, ప్రజా ఉద్యమాలలో, పనిచేశారని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు పంటలకు గిట్టుబాటు ధరలు రావాలని ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని జరిగిన పోరాటంలో ప్రత్యక్షంగా ఎర్రన్న పాల్గొన్నారు. రైతులపై ప్రజలపై ముక్కు పిండి కరెంటు చార్జీలను పెంచుతూ అమలు చేయ చూస్తున్న విధానాలను విరమించుకోవాలని పోరాడిన గొప్ప నాయకుడని వారన్నారు. తానున్న ప్రాంతానికి సాగు తాగునీరుకై మధ్యలో ఆగిపోయిన మంచి 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఉద్యమించిన గొప్ప రైతు నాయకుడు ఎర్రన్న అని భూమయ్య అన్నారు. ఎర్రన్న జరిపిన పోరాటాలను మననం చేసుకొని రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమ ఉద్యమాలు నిర్మించినప్పుడే ఆయనకు అర్పించే ఘనమైన నివాళులని ఆయన అన్నారు. అందుకని ఈ నెల 22న నిర్వహించే సంతాప సభకు ఎర్రన్న అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, బంధువులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని భూమయ్య కోరారు.

హాకీ జాతీయ స్థాయి టోర్నీకి ఎంపిక

కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి)నవంబర్ 15
బీబీపేట మండలంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల హాకీ టోర్నమెంట్ లో జాతీయస్థాయి హాకీ టోర్నీకి తెలంగాణ రాష్ట్ర హాకీ జట్టును ఎంపిక చేయడం జరిగిందని టోర్నమెంట్ పరిశీలకు లు నిరంజన్ గౌడ్, కామారెడ్డి ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈద శ్రీధర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగాల ఆంజనేయులు తెలియజేశారు. ఇట్టి ఎంపికలో సాక్షిత, లోహిత, మల్లేశ్వరి, కే రక్షిత, బి సంధ్య, కే సంధ్య, డి పవళి, ఎన్ అక్షయ, జి శ్రీ జనని, ఈ మనస్విని, పి మహేశ్వరి, జె నందిని, ఐ జ్యోతిర్మయి, బి ప్రసన్న, పి అనూష, ఎస్ ఇప్సితారెడ్డి, ఏ వర్షిని, పి లాస్యిక, పి కీర్తి, బి యశస్విని, ఎన్ శరణ్య, సిహెచ్ రిషిక, ఏ దర్శిని, సోనాక్షి లు ఎంపికయ్యారని తెలియచేశారు.



భూముల రీసర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలి

భూ హద్దులు, రికార్డుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు

బాచన్ పల్లిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :
భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం భీంగల్ మండలం బాచన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం□□భూ విస్తీర్ణాన్ని కొలవడం□□సంబంధిత భూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే సమయంలో ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం,హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి



పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరి చూసుకోవాలని అన్నారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి వెంటదివెంట పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనసాగేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రీ సర్వే కోసం వినియోగిస్తున్న రోవర్ మెషిన్లను మరిన్ని



జిల్లాకు తెప్పిస్తున్నామని, వీటిని వినియోగిస్తూ అదనపు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,ఉత్తమ పనితీరు కనబర్చే సర్వేయర్లకు ప్రతి నెల ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషికాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, తహసీల్దార్ కిరణ్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులున్నారు.

డ్రగ్స్, గంజాయి రహిత గ్రామంగా చిన్నమల్లారెడ్డిని తీర్చిదిద్దడమే లక్ష్యం

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. యువత భవిష్యత్తును కాపాడుకోవాలి

గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ.. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు గ్రామస్తుల ప్రతిజ్ఞ

కామారెడ్డి రూరల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)'
గ్రామాన్ని డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చిన్నమల్లారెడ్డి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా సాగుతూ డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని సైతం నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి మంచి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్వాహకులు కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజు, ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు వడ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగోని లక్ష్మీరాజా గౌడ్, మాజీ సర్పంచులు రామగౌడ్, ఆనందరావు, ఉప సర్పంచ్ కుమార్, స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

బీర్కూర్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



ఉచిత షుగర్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 23 మందికి రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించగా, ఐదుగురిలో షుగర్ స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించి మెరుగైన వైద్య పరీక్షలు, చికిత్స కోసం బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, మధుమేహ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నారాం ప్రవీణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్, రవీందర్ జెట్టి, లయన్ మేరు భరత్, నాగరాజు టీచర్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సదాశివపేటలో మిన్నంటిన అయ్యప్ప నామస్మరణ.. ఇరుముడులతో శబరిమలకు పయనమైన 18 మంది స్వాములు!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సదాశివపేట పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. 'స్వామియే శరణం అయ్యప్ప' అనే శరణు ఘోషతో పట్టణ వీధులు మారుమోగాయి. 41 రోజుల కఠిన మండల దీక్షను పూర్తి



చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వామి ఎర్ర నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అత్యంత నియమనిష్ఠలతో మండల దీక్షను పూర్తి చేసుకున్న 18 మంది అయ్యప్ప స్వాములు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడులు ధరించారు.
అనంతరం స్వాములందరూ ఊరేగింపుగా గ్రామ దేవత శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యాత్ర నిర్విఘ్నంగా సాగాలని ఆశీస్సులు తీసుకున్నారు. భక్తుల జయజయధ్వానాలు, 'స్వామియే శరణం అయ్యప్ప' అనే నామస్మరణల మధ్య స్వాములు శబరిమల యాత్రకు పయనమయ్యారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గురుస్వాములు ఆర్ఐ సుధాకర్ గౌడ్, చెన్నాకర్ స్వామి, గోన శంకర్ స్వామిలతో పాటు పలువురు భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు.

భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :
జన్ జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా భగవాన్ ధర్తి ఆబా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా చౌట్కూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలోని ప్రభుత్వ



గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరీ దేవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. స్థానిక వార్డు సభ్యురాలు భవాని కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధికారుల సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ ప్రజలు వీక్షించారు. అనంతరం విద్యార్థులు ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరీ దేవి మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గిరిజన వీరుల చరిత్రను, వారి గొప్ప వారసత్వాన్ని యువతకు తెలియజేయడమే జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది ఏ.డి. స్వాతి, రవీందర్, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉపసర్పంచ్ రజనీబాయి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, ఇతర గ్రామాల సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



హత్నూర లో డీజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మండల గౌరవ అధ్యక్షుడిగా కిషన్ రావు

అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య

డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు విజయవంతం చేయాలి

హత్నూర్ 15నవంబర్ (ప్రజాజ్యోతి):
దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) హత్నూర మండల కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ వరిగుంతం శంకర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి కమిటీ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు.ఈ ఎన్నికల్లో మండల గౌరవ అధ్యక్షుడిగా మీనంపల్లి కిషన్ రావు,అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య, ఉపాధ్యక్షుడిగా నాయికోటి ప్రభాకర్,





ప్రధాన కార్యదర్శిగా పరమేషుల కిష్టయ్య,సహాయ కార్యదర్శిగా కొండేగల్ల శ్రీధర్, కోశాధికారిగా బక్కోల్ల ప్రతాప్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా బ్యాగరి శ్రీహరి, వరిగుంతం శంకర్, ఆవుల మల్లేష్,నీరుడి మనోహర్,తూర్పాటి రమేశ్, బ్యాగరి పద్మారావు,నాయికోటి పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ ఈ నెల 18న సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దళిత జర్నలిస్టుల హక్కులు,భద్రత,సామాజిక న్యాయం,అక్రిడిటేషన్,హెల్త్ కార్డులు, ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,ఇళ్ల స్థలాలు,ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జర్నలిస్టులందరూ పెద్దఎత్తున తరలివచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠకు రూ.21 వేల విరాళం అందజేత

శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 15:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని పురాతన శ్రీ సీతా రాములవారి కోదండ రామాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక



మానికి శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహాయంగా రూ.21,000 (ఇరవై ఒక్క వేల రూపాయలు) నగదును పురోహితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్,షేక్ దావూద్,వార్డు సభ్యులు దానబోయిన కృష్ణ,ఈసారపు రాజు గౌడ్,కోలా కిషన్, షేక్ అలీ,వజ్జే శ్రీనివాస్ స్వామి, కమలయ్య గారి వెంకటేష్,బాసంపల్లి ప్రభులింగం గౌడ్,వర్రే మల్లేష్ యాదవ్, మెతుకు మల్లేష్,రాజిపేట్ చిన్న రాములు,లస్కరి ఆంజనేయులు,కార్తీక్ యాదవ్,సంఘని భరత్,కొత్తపేట నిశాంత్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

గలీజ్ ప్రిన్సిపాల్

వెటర్నరీ విద్యార్థులపై లైంగిక వేధింపులు ఫోక్సో కేసు నమోదు

చిన్నకోడూరు,నవంబర్15(ప్రజాజ్యోతి):
విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువే విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన చంద్రపూర్ ప్రభుత్వ వెటర్నరీ కాలేజీలో చోటుచేసుకుంది.కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ గత నెల రోజులుగా మొదటి సంవత్సరం విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని విద్యార్థినులు ఆరోపించడం కలకలం రేపింది. ప్రతినిత్యం కళాశాలలో విద్యార్థినిలకు గలీజ్ ప్రిన్సిపల్ నుండి ఎదురవుతున్న





వేధింపుల విషయం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ అధికారులకు తెలియడంతో విషయం వెలుగులోకి వచ్చింది.హాస్టల్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తూ, రాత్రివేళల్లో వేధింపులకు గురి చేసేవాడని అదేవిధంగా సెలవుల్లోనూ ఇంటికి వెళ్తే మొబైల్‌కు అసభ్య సందేశాలు పంపుతున్నా రంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో హాస్టల్ కి వచ్చి పరుష పదజాలం వాడుతూ ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. కాలేజీలో తమకు ఎదురవుతున్న వేధింపులను భరించలేక విద్యార్థినిలు తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పటంతో యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో యూనివర్సిటీ నుండి వచ్చిన కమిషన్ బృందం ఈనెల 13వ తేదీన కళాశాలలో విద్యార్థినిల నుండి రాతపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించి యూనివర్సిటీ ఉన్నతాధికారులకు అందించినట్లు తెలిసింది. ప్రిన్సిపల్ ను కఠినంగా శిక్షించాలి: తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని చదువుకునేందుకు కళాశాలకు పంపిస్తే తమ పిల్లలపై వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ రాజేందర్ ను కఠినంగా శిక్షించాలని విద్యార్థినిల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఫోక్సో కేసు నమోదు: తమను వేధింపులకు గురిచేసిన ప్రిన్సిపాల్ రాజేందర్ పై విద్యార్థినిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

మానవత్వానికి మారుపేరుగా వానర సేన

సిద్దిపేట, నవంబర్ 15, (ప్రజాజ్యోతి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ మానవతా సేవల్లో ముందుంటున్న వానర సేన ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14వ విడత ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కొండగట్టులో నిర్వహించారు.కొండగట్టు ప్రాంతానికి చెందిన జంగోనీ నరేష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.



భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్న ఆ కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారిన పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచి తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనిల్, బాబు, శ్రీనివాస్, కర్ణాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. సేవాభావంతో బాధిత కుటుంబానికి చేయూత అందించిన వానర సేన ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లా భావించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పెన్షన్లు

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల 50,000 మందికి పింఛన్లు మంజూరు చేసాం

మెదక్ జిల్లాలో 11వేల మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి

వితంతువులకు, ఒంటరి మహిళలకు,దివ్యాంగులకు

చేనేత మరియు గీత కార్మికులకు పింఛన్ *ఆత్మగౌరవంతో జీవించే ఆసరా భరోసా

రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ

నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన చేయూత పింఛన్ల కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహఅన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని అయన స్పష్టం చేశారు.. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ ల మంజూరు ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల నూతన పింఛన్లు మంజూరు చేయగా, ఒక్క మెదక్ జిల్లాలోనే 11 వేల పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు కలిపి 1,400 పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తోందన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండానే లక్షల రూపాయల రుణాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి రంగాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.రాష్ట్రంలో గుడిసెలు లేని సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఏటా 3,800 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.





ఇందులో భాగంగా టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు 1,400 ఇళ్లు కేటాయించగా, ఇప్పటివరకు 400 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రాష్ట్ర



ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, అందోల్, బొడ్మాట్ పల్లి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక నిరుద్యోగ యువతకు, నైపుణ్యం కలిగిన యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లలో రేగోడు అల్లాదుర్గ్, టేక్మాల్ మండలాల్లో వితంతువులు,965 ఒంటరి మహిళలు166 , దివ్యాంగులు 195 గీత కార్మికులు 60 మంది ఉన్నారనితెలిపారు .కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎందరో మహిళలకు పింఛన్ ఆత్మగౌర వంతో జీవించే భరోసానిచ్చింది. అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ పిడి శ్రీనివాసరావు, మెదక్ ఇంచార్జ్ ఆర్డీవో రామకృష్ణ, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ మండలాల ఎంపీడీవోలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

రైతుసంఘం ఆలిండియా 36 వ మహాసభలు

బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి తరలి వెళ్లిన ప్రజా సంఘాల నాయకులు

నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
నల్గొండ జిల్లాలో రైతు సంఘం ఆలిండియా 36 వ మహాసభల బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి ఆయా ప్రజా సంఘాల నాయకులు తరలి వెళ్లడం జరిగింది.
ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం తెలిపారు. బహిరంగ సభ అనంతరం మహాసభ ప్రతినిధుల సభ ప్రారంభం అవుతుందన్నారు.గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహాసభ కర్తవ్యాలను దేశంలో అమలైన తీరని అనుభవాలను చర్చించుకొని దేశవ్యాప్తంగా ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలలో



మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో రైతు సంఘం మహాసభలో జరగబోతున్నాయని ఆ మహాసభల సందర్భంగా మొదటి రోజు 15వ తేదీన బహిరంగసభజరుగుతుందని,ఈ బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి సిఐటియు, వికలాంగుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుల, కార్మిక సంఘం, విద్యార్థి సంఘం ,డివైఎఫ్ఐ రంగం, మహిళా సంఘాలు మెదక్ నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు. బహిరంగ సభకు సీఎం పార్టీ ఆల్ఇండియానాయకురాలు కామ్రేడ్ బృందా కారత్ హాజరై ప్రసంగించనున్నట్లు ఆయన చర్చించడం జరుగుతుందన్నారు. దేశంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఏ విధంగా ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించాలి అనేది ఈ మహాసభల్లో ఆల్ ఇండియా నాయకత్వంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు సుమారు వెయ్యి మంది చర్చల్లో పాల్గొంటారన్నారు. రాబోయే మూడు సంవత్సరాల లో పోరాటాలను రూపొందించడం కోసం ఆల్ ఇండియా నూతన కమిటీని ఈ మహాసభలలో ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. బహిరంగ సభకు వెళ్ళిన వారిలో ఆయా ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

–జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

సిద్దిపేట, నవంబర్ 15, (ప్రజాజ్యోతి): గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం సూచించారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు



ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, పాఠకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దరిపల్లి చంద్రం మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువత గ్రంథాలయ సేవలను వినియోగించుకొని తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదివే విద్యార్థులే ఉన్నత ఉద్యోగాలను సాధించగలరన్నారు.పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు. గ్రంథాలయాన్ని చదువుకు వేదికగా మలుచుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పాఠకులకు పిలుపునిచ్చారు.

సీఎం సభకు భారీ ఏర్పాట్లు

19న సాయంత్రం నాలుగు గంటలకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

ఘన స్వాగతానికి కాంగ్రెస్ శ్రేణుల ఏర్పాట్లు

ముస్తాబాద్ చౌరస్తా నుండి సభాస్థలి వరకు పాదయాత్ర

సిద్దిపేట నుండి రెండు కొత్త పథకాలకు స్వీకారం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 15(ప్రజాజ్యోతి):
సిద్దిపేట లో ఈనెల 19వ తేదీన జరగనున్న సీఎం సభకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి అయిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున ఘన స్వాగతం పలుకుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ తెలిపారు. ఆదివారం సిద్దిపేట నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి నేడు సిద్దిపేటకు రానున్నారని అన్నారు. 19వ తేదీన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు చేయూత నిచ్చేందుకు సిద్దిపేట వేదికగా ఇందిరా బీమా పథకం ను ప్రారంభించడం తో పాటు రెండో విడత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభి స్తారని అన్నారు. సభలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 19వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట కలెక్టరేట్ తెలిపారు వద్ద చేరుకుంటాడని అన్నారు. కలెక్టరేట్ నుండి వాహనాలతో భారీగా సిద్దిపేట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా సిద్దిపేట బీజేఆర్ చౌరస్తా కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా విక్టరీ టాకీస్ చౌరస్తా ద్వారా ముస్తాబాద్ చౌరస్తా వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహ వద్దకు చేరుకొని జయంతి సందర్భంగా పూలమాల వేసి ఇందిరాగాంధీకి నివాళులు అర్పిస్తారని అన్నారు. అనంతరం ముస్తాబాద్ చౌరస్తా నుండి సభాస్థలి వరకు రెండు కిలోమీటర్లు పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పాదయాత్రగా



సభాస్థలి వద్దకు చేరుకుంటారని అన్నారు. సభాస్థలి వద్ద ఉన్న అన్ని గ్యాలరీల లోని రైతులు, యువకులు, మహిళలు, పార్టీ శ్రేణులను, ప్రజలను నేరుగా కలుస్తారని అన్నారు. అనంతరం సభా వేదిక నుండి ఇందిరా బీమా పథకం ను ప్రారంభించి, రెండో విడత ఇందరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అని అన్నారు. సభ వేదికనుండే సిద్దిపేటకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర కేబినెట్, ఎమ్మెల్యేలతో సహా అందరూ హాజరుకానున్నారని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 43 వార్డులతో పాటు, ఐదు మండలాల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణను చేస్తున్నట్లు, రెండు లక్షల పైగా జన సందోహం మధ్య జరిగే ఈ సభతో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహం కలుతుందన్నారు. ఈ సభకు సిద్దిపేట నియోజ కవర్గంలోని రైతులు యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయపంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు దాస అంజయ్య మార్క సతీష్ ఖలీముద్దీన్ రాజబహదూర్ రెడ్డి అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీప్రకారం

రూ. 10. 116అందించిన సర్పంచ్ ఉద్దా ల లలితా జైపాల్

మోమిన్ పేట్ నవంబర్(15) (ప్రజా జ్యోతి):
సయ్యద్ అల్లిపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వివాహ కార్యక్రమానికి10. పదివేల 116 రూపాయలను ఆదివారంనాడు మోమిన్ పేట





మండల సయ్యద్ అల్లీ పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దా ల లలితా జైపాల్ అందజేశారు సయ్యద్ అల్లి పూర్ గ్రామానికి చెందిన తెలుగు మల్లయ్య లక్ష్మీ దంపతుల కుమారునివివాహ శుభకార్యము మోమిన్ పేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో వివాహ శుభకార్యక్రమం కు హాజరైఇచ్చిన మాటకు నిలబెట్టుకొని ఆర్థిక సాయం అంద చేసి వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా మన గ్రామానికి ఇలాంటిసేవా భావం కలిగిన సర్పంచ్ ఉద్దాలా లలిత జైపాల్ ఉండడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు సర్పంచ్ చూపిన మానవతం అందరినీ ఆకట్టుకుంది వివాహానికి హాజరైన అందరూ సర్పంచ్ ను సన్మానించిఅభినందించారు ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి మైపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్ వెంకటరెడ్డి వార్డు సభ్యులు లక్షి కాంత్ రెడ్డి ముకుంద రెడ్డి విఠల్ రెడ్డి చంద్రయ్య బలవంత్ రాజు గోపాల్ సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించడం సరికాదు

దౌల్తాబాద్ నవంబర్, 15(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలం లోని కుప్పగిరి దళిత మాజీ సర్పంచ్ హరికృష్ణపై స్థానిక కాంగ్రెస్ నేత కులం పేరుతో దూషించి





అవమానపరిచి అసభ్య పదవిజాలంతో దూషించిన సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రం అందజేశారు,అనంతరం పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నేత పై సుమాటోగా కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నేలమట్టం చేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని, మాజీ సర్పంచ్ మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ అధికారులకు తెలియ జేశారు, సమాచారం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నేత సాయంత్రం ఒక దళిత మాజీ సర్పంచ్ పై పరుష పదజాలంతో దూషించడం సరికాదన్నారు, వెంటనే మాజీ సర్పంచ్ హరికృష్ణకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గ బిస్ని ఇంచార్జ్ యు రమేష్ బాబు,మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,మాజీ జడ్పీటీసీ పకీరుప్ప,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు,మాజీ సర్పంచ్ శిరీష రమేష్,మహిపాల్,నర్సింలు, ఎర్రన్ పల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అశోక్, వీరేందర్,శ్రీనివాస్,అర్ మహేష్ కుమార్, అంబేద్కర్ సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిసి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పరి కిరణ్ కుమార్

-నియామక పత్రం అందజేస్తున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్,

పెద్దేముల్ నవంబర్ 15 ప్రజా జ్యోతి :-
వికారాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా పెద్దేముల్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి కిరణ్ కుమార్ సాగర్ ను



నియమించారు.ఆదివారం రోజు తాండూరు పట్టణ శివారులోని ఎస్ వి ఆర్ గార్డెన్ లో ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేసినట్లు ఒక్క ప్రకటలో తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం యువతను రాజకీయంగా, సామాజికంగా చైతన్యపరచడమే తన ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. బీసీలు విద్య, ఉద్యోగం,రాజకీయం, ఆర్థిక రంగాలతో పాటు అన్ని విధాలుగా రాణించేలా తన వంతు కృషి చేస్తానన్నారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ యువతకు మార్గనిర్దేశం చేస్తానన్నారు. జిల్లాలో బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ బీసీల ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘ సభ్యులు ఉన్నారు.

సీసీఐ సిమెంట్ పరిశ్రమకు బొగ్గు సరఫరాలో అంతరాయం


-వారం రోజులుగా నిలిచిపోయిన సిమెంట్ ఉత్పత్తులు
-ఆందోళనలో కార్మికులు ఉద్యోగులు
-ఎంపీ ని కలిసిన సీసీఐ కార్మిక సంఘాల నాయకులు

తాండూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి :-
వికారాబాద్ జిల్లా తాండూరు మండ లం కరణ్ కోట్ గ్రామ సమీపంలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) పరిశ్రమకు కష్టాలు మొదలయ్యాయి.గత వారం రోజులుగా సింగరేణి బొగ్గు గనుల నుండి రావలసిన బొగ్గు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో సిమెంట్ ఉత్పత్తులు కూడ పూర్తిగా నిలిచిపోయినట్లు అక్కడికి కార్మికులు, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రోజు రోజుకు
సిసిఐ సిమెంట్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. సిమెంటు తయారీకి అవసరమైన బొగ్గు నిల్వలు లేకపోవడంతో ప్లాంట్ ను షట్‌డౌన్ చేసే పరిస్థితికి వచ్చిందని ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.
పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్)నుంచి బొగ్గు అవసరమైనంత మేరకు సరఫరా లేకపోవడం, మరోవైపు గూడ్స్ రైల్ వ్యాగన్ కొరత కూడా పరిశ్రమ కార్యకలాపాలకు ఆటంకంగా కల్గించినట్లు కార్మిక వర్గాల ద్వారా



తెలుస్తుంది.ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన సీసీఐ యాజమాన్యం గత 15 రోజుల క్రితమే రైల్వే శాఖ అనుమతులకు సంబంధించి ముందస్తుగానే అడ్వాన్స్ గా అవసరమైన ఆర్థిక వనరులను విడుదల చేసినట్లు చెప్పారు. సంబంధిత రైల్వే సంస్థ చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి), ఇతర రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ ఎలాంటి సానుకూల స్పందన రావడం లేదనే సంకేతాలు వచ్చినట్లు తెలిపారు.ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే పరిశ్రమ మనుగడకే ప్రమాదం ఏర్పడు తుందని యూనియన్ ప్రతినిధులు వంశీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వ రంగ సంస్థలైన సిసిఐ కంపెనీని రక్షించడం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు వారి జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తపరిచారు.





రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన సిద్ధాపూర్ చిన్నారి

జాతీయ స్థాయి పోటీలకు మరో అడుగు దూరంలో రియా వర్షిక రెడ్డి

కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
కొత్తూరు సిద్ధాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి నల్లపోలు



రియా వర్షిక రెడ్డి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించి ప్రతిభ చాటింది. శంషాబాద్‌లోని ఎకలవ్య పాఠశాలలో యూకేజీ చదువుతున్న రియా వర్షిక



రెడ్డి, హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 4–6 సంవత్సరాల విభాగంలో మూడో స్థానం సాధించి రజత పతకాన్ని అందుకుంది.ఈ విజయంతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ ప్రతిభను చాటిన రియా వర్షిక రెడ్డిపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రియా వర్షిక రెడ్డి తల్లిదండ్రులు డాక్టర్ సౌజన్య, నరేందర్ రెడ్డిలు తమ కుమార్తె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారి మరిన్ని విజయాలు సాధించి జాతీయస్థాయిలోనూ రాణించాలని పలువురు ఆకాంక్షించారు.

పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనకు బ్రేక్

35 రోజుల పోరాట ఫలితం
ఎరవెల్లి జగన్ ఉద్యమానికి ఘన విజయం
జీవో 157 విడుదల
విద్యార్థి జేఏసీ పోరాటానికి తలొగ్గిన ప్రభుత్వం
ఉన్నత విద్యాశాఖ పరిధిలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు
అధ్యాపకుల సహాయ నిరాకరణతో కదిలిన సర్కారు

కూకట్ పల్లి నవంబర్ 15(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విలీన ప్రతిపాదనపై సాగిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. 35 రోజుల పాటు విద్యార్థులు చేసిన అలుపెరగని ఉద్యమం ప్రభుత్వ నిర్ణయాన్ని పునరాలోచించేలా చేసింది. యంగ్ ఇండియా



స్కిల్స్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనకు బ్రేక్ వేస్తూ ఉన్నత విద్యాశాఖ పరిధిలోనే కళాశాలలను కొనసాగించాలని ప్రభుత్వం నవంబర్ 13న జీవో ఎం.ఎస్. నం.157 జారీ చేసింది.ఈ విజయానికి తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర చైర్మన్, జేఎన్‌టీయూహెచ్ డీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎరవెల్లి జగన్ నాయకత్వంలో సాగిన 35 రోజుల ఉద్యమమే ప్రధాన కారణమని జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.

35 రోజుల పోరాటం.. ప్రభుత్వంపై ఒత్తిడి!

పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన విద్యార్థులు, అధ్యాపకుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల సర్వీసు భద్రత వంటి అంశాలపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి.ఈ నేపథ్యంలో ఎరవెల్లి జగన్ విద్యార్థి జేఏసీని సంఘటితం చేసి 35 రోజుల పాటు నిరంతర ఉద్యమాన్ని నడిపించారు. ధర్నాలు, నిరసనలు, సమావేశాలు, వినతిపత్రాల సమర్పణతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. విద్యార్థుల గొంతుకను ప్రభుత్వ పెద్దల వరకు వినిపించడంలో జేఏసీ కీలక పాత్ర పోషించింది.

అధ్యాపకుల సహాయ నిరాకరణ.. ఉద్యమానికి అదనపు బలం!

విద్యార్థుల ఆందోళనలకు అధ్యాపకులు సైతం మద్దతుగా నిలవడం ఉద్యమంలో కీలక మలుపుగా మారింది. అధ్యాపకుల సహాయ నిరాకరణతో పాలిటెక్నిక్‌ల సమస్య రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విద్యార్థులు, అధ్యాపకులు ఒకే వేదికపైకి రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి మరింత పెరిగింది.

జీవో 97కు సవరణ.. జీవో 157తో స్పష్టత!

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీ సిఫార్సులను పరిశీలించిన అనంతరం గతంలో జారీ చేసిన జీవో 97కు సవరణలు చేసింది. తాజాగా విడుదల చేసిన జీవో 157 ప్రకారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నత విద్యాశాఖ పరిపాలనా నియంత్రణలోనే కొనసాగనున్నాయి. ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మాత్రం నిర్దేశిత నిబంధనల ప్రకారం కొనసాగనున్నాయి.

ఉద్యమ నాయకత్వానికి ప్రశంసల వెల్లువ!

35 రోజుల పాటు వెనక్కి తగ్గకుండా విద్యార్థుల సమస్యలపై పోరాటం కొనసాగించి, వివిధ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఎరవెల్లి జగన్ నాయకత్వంపై విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

విద్యార్థుల ఐక్యతకు విజయం.. పోరాటానికి గుర్తింపు!

విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాల్లో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని ఈ ఉద్యమం స్పష్టం చేసింది. పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణ కోసం సాగిన 35 రోజుల పోరాటం విద్యార్థి ఉద్యమ చరిత్రలో గుర్తుండిపోయే పరిణామంగా నిలిచిందని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఎరవెల్లి జగన్‌కు విద్యార్థులు, అధ్యాపకులు, జేఏసీ నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ సాల్వీడ్ పాఠశాల విద్యార్థి లావణ్య

కుల్కచర్ల మండలం నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
కుల్కచర్ల మండల కేంద్రంలోఈ నెల 13.14.15 తారీఖున సంగారెడ్డి జిల్లా హద్నూర్ మండలం దౌల్తాబాద్ గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ యూ _14 బాలికల విభాగంలో జరిగిన వాలీబాల్ పోటీలలో కుల్కచర్ల మండలం జడ్.పి.హెచ్.ఎస్ సాల్వీడ్ పాఠశాలకు చెందిన కాట్రావత్ లావణ్య, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికవటం జరిగింది. ఈనెల.22.23 24 వ తేదీలలో మహారాష్ట్ర లోని షిరిడీలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ఆడనుంది లావణ్య వాలీబాల్ పోటీలకు ఎంపికవటం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నకేశవులు గా కృషి అమ్మాయి ప్రతిభ సాల్వీడ్ పాఠశాలకు గర్వకారణం అని వికారాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా సార్, సంతోషం వ్యక్తం చేశారు.



ఘనంగా ముగిసిన దారూర్ జాతర మహోత్సవాలు

వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

దారూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా దారూర్‌లో నిర్వహించిన జాతర మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగాయి. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జాతర



ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సేవా బృందాలు, పాఠశాలల ప్రతినిధులు జాతరలో పాల్గొని తమ సేవలను అందించారు. భక్తుల రాకతో జాతర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట చేరడంతో జాతర ఐక్యతకు, భక్తిభావానికి ప్రతీకగా నిలిచింది. నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లతో జాతర మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఆదివారం ముగింపు కార్యక్రమంతో జాతర ఉత్సవాలకు తెరపడింది.

బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం

మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు, వ్యాయామం, సరైన ఆహారపు అలవాట్లతో బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించవచ్చని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కల్పించేందుకు ఇండియన్ సొసైటీ ఫర్ బ్రెయిన్ స్ట్రోక్ ప్రివెన్షన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒత్తిడికి దూరంగా ఉంటూ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు, పతకాలు అందజేశారు.





ధర్మారం గ్రామానికి 18 నూతన పింఛన్లు మంజూరు

నలుగురు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల అందజేత



కోరుట్ల రూరల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)

కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామానికి మొత్తం 18 నూతన పింఛన్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గౌరవ మంత్రివర్యుల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, ఎంపీడీవో, ఉపసర్పంచ్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. నూతన పింఛన్లు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి నవంబర్ 15 ప్రజాజ్యోతి

గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుర్రు వెంకయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని మరియు బొంకూర్ గ్రామంలో రిసెప్షన్ లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పాల్గొన్నారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డితో కలిసి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నూతన దంపతులు జీవితాంతం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలిసి మెలిసి జీవించాలని మంత్రి ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట బొంకూర్ సర్పంచ్ ముల్క శిరీష శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రెవెల్లి సత్యనారాయణ గౌడ్ చిర గంగాధర్ కొండా వెంకటేష్ పురంశెట్టి గౌతమ్ వెంకటేష్ శ్రీధర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గృహప్రవేశ వేడుకలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఏలేటి విజయేందర్‌రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు

ఎండపల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి

మండలంలోని రాజరాంపల్లి గ్రామానికి చెందిన ఏలేటి విజయేందర్‌రెడ్డి (లడ్డు పటేల్) నూతన గృహప్రవేశ మహోత్సవం సందర్భంగా

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న విజయేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు



తెలియజేసి, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయేందర్‌రెడ్డి కుటుంబానికి అభినందనలు తెలిపారు.వీరి వెంట ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మేరుగు జానీ, మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు ఉదయ్ నందన్ రెడ్డి భారీ విరాళం

రెడ్డిపల్లి గ్రామ ఆధ్యాత్మిక వేడుకకు రూ..16 లక్షల ఆర్థిక సాయం.. గ్రామ సంప్రదాయాల పరిరక్షణకు అండగా నిలిచిన యూప్ టీవీ, టూరిటో వ్యవస్థాపకుడు

వీణవంక ,నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

గ్రామ సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక కార్యక్రమాల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తూ యూప్ టీవీ & టూరిటో సంస్థల వ్యవస్థాపకులు, ఫౌండర్ అండ్ సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని రెడ్డిపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఏకంగా రూ.1,16,000 ఆర్థిక విరాళాన్ని అందజేశారు.గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు అండగా నిలుస్తూ ఉదయ్ నందన్ రెడ్డి అందించిన ఈ భారీ విరాళం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగినప్పటికీ, పుట్టిన గడ్డతో అనుబంధాన్ని కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధి, సంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వామి కావడం అభినందనీయమని కొనియాడారు.స్వగ్రామ సంస్కృతి,సంప్రదాయాల పట్ల ఆయనకు ఉన్న మమకారం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామ పెద్దలు అభిప్రాయ పడ్డారు.కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక కార్యక్రమాల విజయవంతానికి తన వంతు ప్రోత్సాహం అందించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ నందన్ రెడ్డి అభిమానులు , బొడ్రాయి ప్రతిష్ఠాపన నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున పాడి ఉదయ్ నందన్ రెడ్డికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

జిల్లాలో 13,913 మందికి కొత్త పింఛన్లు మంజూరు.

మిగిలిన అర్హుల దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

జగిత్యాల, నవంబర్ 15 , ప్రజాజ్యోతి. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, అదనంగా మరో 2,000 ఇళ్ల మంజూరుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు.

జగిత్యాల జిల్లాలో కొత్త పింఛన్ల కోసం 18,955 దరఖాస్తులు రాగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి 13,913 మందిని అర్హులుగా గుర్తించి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందవద్దని, ప్రత్యేక కౌంటర్ల ద్వారా వారి దరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ఈ పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. కొత్తగా పింఛన్లు పొందుతున్న 13,913 మంది లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వివిధ కేటగిరీలకు చెందిన సుమారు 2.13 లక్షల మందికి ప్రతి నెలా సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. నూతన పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను మండల, జిల్లా స్థాయి అధికారుల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించినట్లు వివరించారు.

కొత్తగా మంజూరైన పింఛన్లలో ఒంటరి మహిళలు 1,714 మంది, వితంతువులు 6,434 మంది, దివ్యాంగులు 2,710 మంది, కల్లుగీత కార్మికులు 1,873 మంది, చేనేత కార్మికులు 100 మంది, ఫైలేరియా బాధితులు 1,082 మంది ఉన్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున పింఛన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఈ పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.

ఇంకా అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు, దరఖాస్తు చేసుకున్నప్పటికీ పరిశీలనలో మిగిలిపోయిన వారు ప్రత్యేక కౌంటర్లలో వివరాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వచ్చిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి వారం నుంచి రెండు వారాల్లోగా అర్హతలను నిర్ధారించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, డీఆర్‌డీఏ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో ఐదో రోజు పాదయాత్ర

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే ఆకాంక్షతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఐదో రోజు పాదయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తూ చేపట్టిన ఈ పాదయాత్రలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఐదో రోజు పాదయాత్రలో భాగంగా నాయకులంతా యాదాద్రి క్షేత్రానికి చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే తమ ఆకాంక్షను ఈ సందర్భంగా నాయకులు వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమవుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శిస్తూ సాగుతున్న ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు తాడేపు ఎల్లం, కంచం నర్సింలు, కొమ్మెట రాజు, సామాజిక మాధ్యమాల విభాగం ప్రతినిధులు పరిదిపేట వెంకటేష్, జాహింగిర్, గన్నే స్వామి, మామిడ్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు. ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ఆకాంక్షను తెలియజేస్తున్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శనంతో ఐదో రోజు పాదయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 25,001 విరాళం

<

వేములవాడ,నవంబర్,15:ప్రజాజ్యోతి.

రాజన్నసిరిసిల్లజిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల కోసం మల్లారం గ్రామానికి చెందిన వెంకటేష్ రూ. 25,001 (ఇరవై ఐదు వేల ఒక్క రూపాయి) విరాళంగా అందజేశారు. తనకు కొత్తగా ఉద్యోగం రావడంతో, స్వామివారి కృపకు కృతజ్ఞతగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయ పి.ఆర్.ఓ, పెరిక శ్రీనివాస్ కి విరాళం మొత్తాన్ని అందజేశారు. అనంతరం దాత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, శాలువాతో సత్కరించారు.



సేవే లక్ష్యంగా.. సమాజమే స్ఫూర్తిగా!

11 ఏళ్ల నిరంతర సామాజిక సేవకు అరుదైన గౌరవం.. మేడి సురేష్‌కు ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ ప్రదానం

ముస్తాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పం



కొందరిలోనే ఉంటుంది. ఆ సంకల్పాన్ని మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తూ, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పదకొండేళ్లుగా సేవా మార్గంలో ముందుకు సాగుతున్న వ్యక్తి మేడి సురేష్. సామాజిక సేవ అనేది ఒకరోజు చేసే కార్యక్రమం కాదు.. నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత. ఈ విషయాన్ని నమ్మిన మేడి సురేష్ గత పదకొండేళ్లుగా సామాజిక సేవకు అంకితమయ్యారు. నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అవసరంలో ఉన్నవారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ హితం ముఖ్యమనే ఆలోచనతో ఆయన సాగిస్తున్న సేవా ప్రయాణం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

ఢిల్లీ వేదికగా శనివారం గౌరవ డాక్టరేట్ ప్రదానం

మేడి సురేష్ గత పదకొండేళ్లుగా సామాజిక సేవా రంగంలో అందిస్తున్న విశేష సేవలు, ప్రజల పట్ల చూపుతున్న బాధ్యత, సమాజ అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని గుర్తించిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండేషన్ ఆయనను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ క్రమంలో శనివారం ఢిల్లీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ చంద్రపాల్ చేతుల మీదుగా మేడి సురేష్ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరఫున సామాజిక సేవా విభాగంలో ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కడం విశేషం. పదకొండేళ్లుగా ఆయన సాగిస్తున్న నిస్వార్థ సేవా ప్రయాణానికి ఈ పురస్కారం జాతీయ స్థాయిలో లభించిన ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

ఒక వ్యక్తికి దక్కిన గౌరవం.. ఒక గ్రామానికి గర్వకారణం

సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి ఎదిగి, తన సేవా కార్యక్రమాలతో గుర్తు పొందడం మేడి సురేష్ సాధించిన ప్రత్యేకత. ఆయనకు లభించిన ఈ గౌరవం కేవలం వ్యక్తిగత విజయంగా మాత్రమే కాకుండా, గూడెం గ్రామంతో పాటు ముస్తాబాద్ మండలానికి గర్వకారణంగా నిలుస్తోంది. పదకొండేళ్లుగా కొనసాగించిన సేవా ప్రయాణానికి గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమాజంలో గుర్తింపు కోసం కాకుండా, సమాజానికి ఉపయోగపడాలనే తపనతో సేవ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. నిరంతర కృషి, నిస్వార్థ సేవకు తగిన గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు. మేడి సురేష్‌కు లభించిన ఈ గౌరవం యువతలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు మరింత మంది సామాజిక సేవ వైపు అడుగులు వేసేందుకు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయ పడ్డారు.

మరింత సేవ చేయాలనే బాధ్యత పెరిగింది

తన పదకొండేళ్ల సామాజిక సేవా ప్రయాణానికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లభించడం ఎంతో ఆనందంగా ఉందని మేడి సురేష్ తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ఇప్పటివరకు అందించిన సేవలకు మించి భవిష్యత్తులోనూ సమాజ సంక్షేమం కోసం మరింత అంకిత భావంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఒక పురస్కారం అందుకోవడం విజయమైతే.. ఆ పురస్కారానికి కారణమైన సేవా స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించడం అసలైన విజయం. ఆ దిశగా సాగుతున్న మేడి సురేష్ సేవా ప్రయాణం మరెందరికో ఆదర్శంగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ. 1,00,116 విరాళం

వేములవాడ,నవంబర్,15:ప్రజాజ్యోతి.

రాజన్న సిరిసిల్ల జిల్లా:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి మరియు విస్తరణ పనుల నిమిత్తం దేవరాజ్, శ్రీమతి ఉమా బాలచందర్ దంపతులు లక్షా నూట పదహారు రూపాయల (1,00,116) విరాళాన్ని అందజేశారు. యూఎస్ఏ లో ఉంటున్న తమ మనుమడు అవ్వాన్ అన్నప్రాసన వేడుక సందర్భంగా వారు ఈ విరాళాన్ని



అందజేయాలని సంకల్పించారు. ఈ మేరకు ఆలయ ఈ.వో రమాదేవికి వారు చెక్కు రూపంలో విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఈవో రమాదేవి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆ దంపతులకు శేషవస్త్రం అందజేసి, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని బహూకరించారు.


గిరిజన హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

కొనరావుపేటలో 151 వ జయంతి వేడుకలు

డీవీఎంసీ సభ్యుడు, సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్

కోనరావుపేట,నవంబర్.15(ప్రజాజ్యోతి)

కోనరావుపేట మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బిర్సా ముండాకు ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీవీఎంసీ సభ్యుడు, సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా కేవలం స్వాతంత్ర్య సమర యోధుడు మాత్రమే కాదని, గిరిజనుల ఆత్మగౌరవానికి, హక్కుల సాధనకు, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.విద్యార్థులు బిర్సా ముండా జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. తమ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూనే సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు గీత భవానీ, రవి, తిరుపతి, రాజు, మదన్ లాల్, శ్యామల, ఊర్మిళ, మంజుల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కుంచెతో మెరిసిన చిన్నారులు

పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

కరీంనగర్ టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిలో కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్‌లోని ఉపగ్న హోమ్స్ వేదికగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ చిత్రలేఖన ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేత చిన్నారులు రూపొందించిన చిత్రాలను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొలం మల్లేష్, ఉపగ్న హోమ్స్ అధ్యక్షుడు సీహెచ్. రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, ప్రధానాచార్యులు శ్రీకర్, విద్యా సమన్వయ కర్త దీప్తిరాణి, ఉపాధ్యాయులు, కాలనీ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణమే పూర్తి కాలే..! అప్పుడే ట్యాంక్ ఒక పక్కకు వంగిందా..?

పిల్లర్లు ఉంటాయా..? కూలిపోతాయా..?

కాంట్రాక్టర్ పిల్లర్లను సరైన సైజ్ లో నిర్మించలేదని ఆరోపణలు...

నిర్మాణంలో సిమెంట్ వాడారా..! లేక యాష్ పౌడర్ వాడారా..? అంటు జనాల ప్రశ్న...

ఈ పనులకే 2 కోట్ల 28 లక్షలా అంటు జనం ఫైర్...

అసలు అధికారులే కాంట్రాక్టర్ తో కలిసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారా...?

జిల్లా యుఎల్బీసీ (కలెక్టర్) మీరైనా జరపట్టించుకోండి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 14, ప్రజాజ్యోతి:
భగత్ సింగ్ నగర్ లో కడుతున్న నీటి ట్యాంక్ ను చూస్తేనే ప్రజలకే భయం పుడుతోంది. నిర్మాణమే ఇంకా పూర్తి కాలే.. అప్పుడే ట్యాంక్ ఒక పక్కకు వంగుతున్నట్టు కనిపిస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రేపు నీళ్లు నింపినప్పుడు ఏం జరుగు



తుందోనన్న భయం పట్టణం మొత్తానికి పట్టుకుంది. ట్యాంక్ ను మోసే పిల్లర్ల పరిస్థితి చూస్తేనే అర్థమవుతుందని జనం చర్చిస్తున్నారు. పిల్లర్లు ఉంటాయా..? కూలిపోతాయా..? అన్నట్టుగా ఉన్నాయని మాట్లాడుకుంటున్నారు. కాంట్రాక్టర్ పిల్లర్లను సరైన సైజ్ లో నిర్మించలేదని, డ్రాయింగ్ లో ఉన్న కొలతలకు, క్షేత్రంలో వేసిన కొలతలకు అసలు పొంతనే లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పిల్లర్లకు వాడాల్సిన ఇనుము, సిమెంట్ ను కూడా తగ్గించేశారని, పైకి మాత్రం పెద్దగా కనిపించేలా పూత వేశారని లోతుగా విమర్శిస్తున్నారు. ఇక నిర్మాణంలో వాడుతున్న మెటీరియల్ పై అయితే పెద్ద అనుమానమే వ్యక్తమవుతోంది.ఇందులో సిమెంట్ వాడారా..! లేక యాష్ పౌడర్ వాడారా..? అని జనం నిలదీస్తున్నారు.

ఈ పనులకే 2 కోట్ల 28 లక్షల రూపాయలా..?

పిల్లర్లను చేత్తో రాస్తేనే పొడి రాలిపోతోందని, కాంక్రీట్ అంటే ఇలాగే ఉంటుందా అని ప్రశ్నిస్తున్నారు. నాణ్యత లేని మిశ్రమంతో కడితే ఆ ట్యాంక్ ఎన్ని రోజులు నిలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులకే 2 కోట్ల 28 లక్షల రూపాయలా అని జనం ఫైర్ అవుతున్నారు. ఇంత సొమ్ము ఖర్చు పెడుతుంటే, కనీసం నాణ్యత కూడా లేకుండా పనులు చేస్తే ఎలా అని మండిపడుతున్నారు. అసలు అధికారులే కాంట్రాక్టర్ తో కలిసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారా.? అనే అనుమానం కూడా ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ప్రజాధనాన్ని ఇలా వృథా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల నుంచి డిమాండ్ వస్తుంది. మున్సిపాలిటీ అధికారులు చూసీ చూడనట్టు ఉంటున్నారని, వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వినపడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా యుఎల్బీసీ (కలెక్టర్) అయినా జోక్యం చేసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. మీరైనా జర పట్టించుకోండి.. స్వయంగా వచ్చి చూడండి.. నిపుణులతో తనిఖీ చేయించండని కోరుతున్నారు. నాణ్యత లేదని తేలితే ట్యాంక్ ను కూల్చి మళ్లీ నిర్మించాలని, కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరని ప్రశ్నిస్తున్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):
మండలం పరిధిలోని, వివిధ గ్రామాల్లో సీజన్ హమాలీలుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సంక్షేమబోర్డు ను ఏర్పాటు చేయాలని, ఏఐటియుసి ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిమ్మటూరి



రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు పని చేసేటప్పుడు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, వాళ్ళ కుటుంబాలకు ఆసరాగా నిలబడాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలపై ఉందని, అందుకొరకే హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా వారి కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే పెరిగిన నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నారావు, రాము, శ్రీనివాసరావు, ఏచూరి అప్పారావు, చింతల వెంకటేశ్వరరావు, నబి, పుల్లయ్య, నాగేశ్వరరావు, ప్రసాద్, ఏసుబాబు, తిరుమలరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చలోజనగామ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):
సత్తుపల్లి నియోజవర్గం. ఎన్టీఆర్ నగర్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గూగులోతు కృష్ణా నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం జనగామ పోస్టర్ ఆవిష్కరణ



చేశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026న జనగామ జిల్లా కేంద్రంలోని విజయమినీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కృష్ణ నాయక్ దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. బంజారా, లంబాడీ గిరిజనుల హక్కుల సాధన, తండాల అభివృద్ధి, గిరిజనుల భూములకు పట్టాలు, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి అని,తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక తండా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి అని, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు జారీ చేయాలి అని, ఇంకా కొన్ని డిమాండ్ తో కూడిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్. జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్. సీనియర్ నాయకులు రోశయ్య నాయక్ బీసీ నాయకుల బీరప్ప ధరావత్ రవి నాయక్ ధరావత్ నాగేంద్ర నాయక్. అర్జున్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి రూ..లక్ష ఆర్థిక సహాయం

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):
యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన తోట గణేష్ కూతురు లహరి ప్రియ 9 సంవత్సరాలు. గత కొంతకాలంగా



లివర్ వ్యాధి తో బాధపడుతుంది. పాప లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం సోషల్ మీడియా ద్వారా అందరి సహాయ సహకారాలతో రూ.1 లక్ష రూపాయలు ఫండింగ్ చేసినారు.మొత్తం ఫండింగ్ రూ. 1,00,000/- లక్ష రూపాయలు ఫౌండేషన్ ముఖ్య సభ్యులు స్వయంగా ఇంటికి వెళ్లి పాప తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న తమ పాప ప్రాణాలు కాపాడటానికి దాతల సహకారంతో లక్ష రూపాయలు సహాయం అందించిన యువభారత శక్తి ఫౌండేషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గెజిటెడ్ ఉపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామల పుల్లయ్య ఎన్నిక

అభినందించిన పలువురు ప్రధానోపాధ్యాయులు



బోనకల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):
ఉపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా రాయల వీరస్వామి 6వ సారి ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామల పుల్లయ్య ఎన్నికయ్యారు. వీరికి రాష్ట్ర పరిశీలకులు విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్ దామోదర ప్రసాద్, కోశాధికారిగా కే శైలజ లక్ష్మి , స్టేట్ కౌన్సిలర్ గా ఆర్ వెంకట్రావు, కే మార్క్, టి సుబ్బారావు లు ప్రకటించారు. వీరి ఎన్నిక పట్ల మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

ఇందిరమ్మ లబ్ధిదారుడి ఇంటిని సందర్శించిన నేతలు

నిర్మాణ పనుల పురోగతిపై ఆరా

నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రజా జ్యోతి:
మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు గట్టిగుండ్ల విజయ్ ఇంటిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ





మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనుల పురోగతిని వారు పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్డే నారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు, గట్టి కొండ విజయ్ ముండ్ర నాగ ప్రసాద్ మందడి లక్షి చందు గట్టికొండ వెంకన్న రేగళ్ల ఎంకటి దేవ పొంగు నాగరాజు తిరుపతిరావు నరేందర్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సాహించేందుకు గోపా పురష్కారాలు.

గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు.

నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రజాజ్యోతి:
గౌడ విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రతిభా పురష్కారాలు



అందిస్తున్నట్లు గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివా సరావు పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి గ్రామంలో ఆదివారం గోపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. తొలుత స్థానిక కాటమయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ సంవత్సరం గౌడ విద్యార్థులు విద్యలో మరింత ముందుకు సాగేలా వారికి తగిన సహకారం అందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు, ' వ్యవసాయ కూలీలు, మరియు గీత కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలకు చదువుల పట్ల ఆసక్తి కలిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు "తెలిపారు. గౌడ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కొలువుల సాధించే వరకు వారిలో చైతన్యం కలిగించేలా ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి సన్మానాలు కూడ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ఉపాధ్యాక్షుడు బొల్లికొండ దర్గయ్య, మారగాని నారాయణ, తోడేటి దుర్గాప్రసాద్, గొల్లపల్లి రత్నం, మారగాని వీరబాబు, మారగాని శ్రీనివాసరావు, నరేష్, సత్యం, గోసుల మల్లిఖార్జున్, శివ, సాయి, హరికృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రజా జ్యోతి)
నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు, సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెంలోని ఆర్డీవో కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా



పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..!

203 పెన్షన్లు.. 24 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు.. ఎమ్మెల్యే పాయం...

కరకగూడెంలో సంక్షేమ పండుగ కార్యక్రమం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / కరకగూడెం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :
అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే



కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కరకగూడెం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు 203 చేయూత పెన్షన్లతో పాటు 24 కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత, నేత కార్మికులు, బీడీ కార్మికులకు చేయూత పెన్షన్లను అందజేశారు. అదేవిధంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచేందుకు 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతర గతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



గిగ్ వర్కర్ల చట్టంపై సర్వత్ర హర్షం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ2023 లో భారత్ జోడో యాత్ర సమయంలో హైదరాబాద్ లో గిగ్ వర్కర్లు తమ కష్టాలను రాహుల్ గాంధీకి చెప్పుకొన్నారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం, ఆయన ఆదేశాల మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమం,భద్రత కోసం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని ఈ పథకంపై సర్వత్ర హర్షం వెలిబుచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.
అదే విధంగా తెలంగాణ విడిపోయే నాటికి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి అప్పులు కుప్పగా మార్చిందని, మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి,సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ చూరగింటున్నారని, అదే విధంగా రాష్ట్రాభివృద్ధి కొరకు పెట్టుబడులను ఆకర్షించటానికి గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేస్తే బి జె పి నాయకులు దేశ వ్యతిరేక సమ్మిట్ అనటం పై మండిపడ్డ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఇకముందైనా అవాకులు చెవాకులు మాని అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. అదే విధంగా గిగ్ వర్కర్ల కష్టానికి తగిన ఆదాయం,చట్టపరమైన రక్షణ కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు,విశ్రాంతి గృహాలు,పింఛను సదుపాయం కల్పిస్తారని అన్నారు. బి జె పి,బి ఆర్ ఎస్ పార్టీలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాబోవు రోజుల్లో ఆపార్టీలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం సీనియర్ సిటిజన్ పాఠకులకు సన్మానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎండీ ఖాదర్ బాబా ప్రారంభించారు.ఈ





సందర్భంగా గ్రంథాలయానికి విశేష సేవలు అందిస్తూ,నిరంతరం పుస్తక పఠనాన్ని కొనసాగిస్తున్న సీనియర్ సిటిజన్ పాఠకులను చైర్మన్ ఘనంగా సన్మానించినారు. అనంతరం పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు బుక్ రీడింగ్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు,పుస్తకాల ప్రాధాన్యత, రచయితల ఆలోచనలు,విజ్ఞానాభివృద్ధిపై బుక్ టాక్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ,గ్రేడ్-1 లైబ్రేరియన్ సి. మల్సూర్,గ్రేడ్-3 లైబ్రేరియన్లు బాబు,వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

రైతు మహాసభలతో పాలకులను మేల్కొలుపుతాం

భద్రాచలం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు నల్లగొండలో జరిగే అఖిలభారత రైతు మహాసభలు వేదిక కానున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి అన్నారు. ఆదివారం జరిగే రైతు గర్జన బహిరంగ సభకు భద్రాచలం నుంచి సుమారు వెయ్యి మంది కార్యకర్తలు తరలివెళ్లారు. అంబేద్కర్ సెంటర్‌లో వాహనాలను సీనియర్ నాయకుడు బీబీజీ తిలక్‌తో కలిసి నర్సారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతు సంక్షేమాన్ని పాలకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు.

నూతన ఎసిబి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎసిబి డీఎస్పీ వై రమేష్

కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 15,(ప్రజాజ్యోతి):
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ కార్యాలయం ఖమ్మంలోని విడోస్ కాలనీ నుండి



పాత మున్సిపాలిటీ ఆఫీసులోకి నూతన కార్యాలయాన్ని ఆదివారం ఏసిబి డిఎస్పీ వై.రమేష్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీబీ పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అనేక అవగాహన ప్రభుత్వ కార్యాలయలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు అందించాలని ఆయన సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు, అవినీతి అక్రమాల అరిక ట్టడంలో ప్రజలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటినుండి తెరుచుకోనున్న శబరిమల ఆలయం

మొదటిపేజీ తరువాయి..

కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టీడీబీ అధ్యక్షుడు, కేరళ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. జయకుమార్ తెలిపారు. ఈ మేరకు ఈటీవీ భారత్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు.భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని సంతోషంగా, ప్రశాంతంగా ఇంటికి తిరిగి వెళ్లాలన్నదే బోర్డు లక్ష్యమని ఆయన చెప్పారు. దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండటం, పొడవైన క్యూలు, అప్పం, అరవణ ప్రసాదం అందుబాటులో లేకపోవడం, అపరిశు భ్రమైన పరిసరాలు, మరుగుదొడ్ల సమస్యలు భక్తులను ఇబ్బంది పెడతాయన్నారు. హోటళ్లు, దుకాణాలు, వసతి గదుల్లో అధిక ధరలు వసూలు చేయకుండా ఈసారి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శబరిమలలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఈసారి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. శబరిమలలోని 18 మెట్లపై గంటకు గరిష్ఠంగా 4 వేల మంది మాత్రమే స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంటుంది. రోజుకు 15 గంటల పాటు దర్శనాలు జరిగినా సుమారు 60 వేల మందికే అవకాశం ఉంటుంది. కానీ వాస్తవంగా వచ్చే భక్తుల సంఖ్య అంతకంటే ఎక్కువగా ఉంటోంది. దీంతో క్యూలలో రద్దీ పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది.దీన్ని దృష్టిలో పెట్టుకుని పంబ, సన్నిధానం ప్రాంతాల్లో రద్దీ పెరిగినప్పుడు కొత్తగా వచ్చే భక్తులను నిలక్కల్‌కు మళ్లించనున్నారు. అక్కడ ఒకేసారి 60 వేల మంది విశ్రాంతి తీసుకునేలా భారీ టెంట్లు, తాగునీరు, వాటర్ కూలర్లను ఏర్పాటు చేశారు. నిలక్కల్ పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి వాహనాల రాకపోకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. వాహనాలను పంబకు పంపించే విషయంలో రద్దీని బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. నిలక్కల్‌లో రూ.4.5 కోట్లతో ఏఐ ఆధారిత స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు. కొండపైకి వెళ్లే మార్గంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అదనపు ఏర్పాట్లు చేశారు. దుకాణదారులు అధిక ధరలు వసూలు చేయకుండా ఆదేశాలు ఇచ్చారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను నిర్ణీత చెత్త డబ్బాల్లోనే వేయాలని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.



డిజిటల్ దిశగా ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్

మొదటిపేజీ తరువాయి..

ఇటీవల సర్కారు పచ్చా జెండా ఊపింది. అలాగే హెచ్ఎంఐఎస్ వ్యవస్థను నేషనల్ క్యాన్సర్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం వల్ల క్యాన్సర్ కేసుల రిజిస్ట్రీ కూడా పక్కాగా నమోదు చేసేందుకు వీలవుతుంది. అలాగే రోగుల సంఖ్య, వ్యాధి తీవ్రత, వినియోగించిన మందులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం లభిస్తుంది. మెరుగైన వైద్య ప్రణాళికలను రూపొందించడంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది.రోగికి సంబంధించిన పూర్తి వైద్య చరిత్ర, పరీక్షల నివేదికలు, ఇదివరకు పొందిన చికిత్సల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో సురక్షితంగా నమోదై ఉంటాయి. దీంతో ఒకవేళ ఫిజికల్ రికార్డులు పోగొట్టుకున్నా ఇబ్బంది ఉండదు. ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా సులభంగా చూసుకునే వీలుంటుంది. ఈ వ్యవస్థతో ఇకపై పేషెంట్ల రిజిస్ట్రేషన్, కన్సల్టేషన్, ఫార్మసీ, ల్యాబ్ టెస్ట్‌ల దగ్గర గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేదు. హాస్పిటల్‌లోని మెడిసిన్, సర్జికల్ పరికరాల నిల్వలు ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అవుతాయి. దీంతో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడేందుకు వీలవుతుంది. ల్యాబ్ శాంపిల్స్ సేకరణ మొదలుకొని రిపోర్టుల జారీ వరకు మొత్తం ప్రక్రియను డిజిటలైజ్ చేయడంతో వాటిని నేరుగా రోగుల ఫోన్‌లకే పంపేందుకు ఆస్కారం ఉంటుంది. దీని ద్వారా పేషెంట్లు వారి రిపోర్టుల కోసం హాస్పిటల్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. రోగులు ఫిజికల్ రిపోర్టులు, రికార్డులను తమతో పాటు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. కేవలం పేషెంట్ మొబైల్, ఆధార్ నంబర్‌ను ఎంట్రీ చేస్తే చాలు, డాక్టర్ ముందున్న కంప్యూటర్‌లో మొత్తం డేటా కనిపిస్తుంది. దీంతో వైద్యులు వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి వెసలుబాటు కలుగుతుంది. నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ టెక్నాలజీతో అనుసంధానించడం, ఆ సంస్థ సహకారం లభించడంతో క్యాన్సర్ చికిత్సలో ఉత్తమ ప్రమాణాలను పాటిస్తారు. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే ముఖ్యంగా ఆసుపత్రి నిర్వహణలో పారదర్శకతను తీసుకొస్తుంది. దీంతో నిధుల వినియోగం, సేవల నాణ్యతను పర్యవేక్షించేందుకు ఉన్నతాధికారులకు సులభం కానుంది.



శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం

గుర్తుతెలియని వాహనం మోటార్ సైకిల్‌ను ఢీ.. ఢీకొట్టి వ్యక్తి పరారు, ఒకరి మృతి

ఆలేరు, నవంబర్ 15(ప్రజాజ్యోతి):
శంషాబాద్ లోని రాళ్లగూడ సర్వీస్ రోడ్డుపై శనివారం సాయంత్రం సుమారు 19:00 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని వాహనం మోటార్



సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న యువకుడు జూకంటి అఖిల్ (27 ఏళ్లు) మృతిచెందాడు. మృతుడి తండ్రి జూకంటి బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఖిల్ తన మోటార్ సైకిల్ (రిజిస్ట్రేషన్ నంబర్: టీఎస్30ఈ9012)పై ఎయిర్‌పోర్ట్ కాలనీ నుండి శంషాబాద్ వైపు వెళ్తున్నాడు. అతను రాళ్లగూడ సర్వీస్ రోడ్డుకు చేరుకున్నప్పుడు, వెనుక నుండి వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం అతని మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టి, ఎక్కడా ఆగకుండా అక్కడి నుండి పారిపోయింది. ఈ ప్రమాదంలో అఖిల్ తన మోటార్ సైకిల్‌తో సహా రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అతని స్నేహితుడైన నరేష్‌కు సమాచారం అందించారు. నరేష్, మరొక స్నేహితుడు ప్రకాశ్‌తో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన అఖిల్‌ను చికిత్స నిమిత్తం మోటార్ సైకిల్‌పై శ్రీనివాస ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత, అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శంషాబాద్ లోని సన్ షైన్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ (సీపీఆర్ చేసినప్పటికీ), అఖిల్‌ను కాపాడలేకపోయారు. రాత్రి సుమారు 21:30 గంటలకు అతను మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుని తండ్రి జూకంటి బలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తూ, ఇతర సంబంధిత సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. తదుపరి విచారణ కొనసాగుతోందని తెలిపారు.

జనసంద్రమైన ఆలేరు పట్టణం:

ఈ ఘటనతో స్వగ్రామమైన యాదాద్రి జిల్లా ఆలేరు మండలంలో విషాదఛాయలు నెలకొన్నాయి. చేతికి ఎదిగిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అనుకోని సంఘటనతో కానరానికి లోకాలకు వెళ్ళాడని తమకు తీరని దుఃఖాన్ని మిగిల్చి వెళ్ళాడని విలపించారు. మరో వైపు ఘటనను తెలుసుకున్న బంధువులు, మిత్రులు,



స్థానికులు కడసారి చూపు కోసం తండోపతండాలుగా కదిలివచ్చారు. దాంతో ఆలేరు పట్టణం జనసంద్రంగా మారింది. కన్నీటి నివాళుల మధ్య అఖిల్ అంత్యక్రియలు ఆదివారం పూర్తి అయ్యాయి.

నాణ్యతకు తిలోదకాలు!

కోటి రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం.. నిర్మాణ పనుల నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ కరువు?

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
పట్టణ అభివృద్ధి, మునిసిపాలిటీకి ఆదాయం రావాలన్న లక్ష్యంగా కోట్లాది రూపాయలు వెచ్చించి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న సిమెంట్, ఇసుక, స్టీల్ తదితర నిర్మాణ సామగ్రి నాణ్యతపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతు



న్నాయి. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న భవనం దశాబ్దాల పాటు ప్రజలకు ఉపయోగపడాల్సి ఉంది. అలాంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వకుండా పనులు కొనసాగితే భవిష్యత్తులో భవనం మన్నికపై ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పర్యవేక్షణ ఎక్కడ?

నిర్మాణ పనులకు సంబంధించిన అంచనా వ్యయం, నాణ్యతా ప్రమాణాలు, ఉపయోగించాల్సిన మెటీరియల్ వివరాలు, కాంట్రాక్టు నిబంధనలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్నది సంబంధిత మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన బాధ్యత ఉంది. సిమెంట్, ఇసుక, స్టీల్ నాణ్యతపై అవసరమైన పరీక్షలు నిర్వహించి నిర్మాణ నాణ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

అధికారులు స్పందించాలి..

కోటి రూపాయలతో చేపట్టిన ఈ నిర్మాణ పనులపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారు

ప్రజాధనం అంటే ప్రజల సొమ్ము. ఆ నిధులతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. కానీ సదాశివపేట మున్సిపల్ పరిధిలో రూ. 1కోటి ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనుల నాణ్యతను ఇంజనీరింగ్ విభాగం అధికారులు గాలికి వదిలేశారు.

లపై ఉంది. నిర్మాణ పనులకు సంబంధించిన నాణ్యతా పరీక్షలు నిర్వహించి, వాటి నివేదికలను ప్రజలకు వెల్లడించాలి. పనుల్లో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి.

ప్రజాధనం.. ప్రజల ఆస్తి!

ప్రభుత్వ నిధులతో నిర్మించే భవనాలు కేవలం కాంట్రాక్టర్లకు పనులు కల్పించే ప్రాజెక్టులు మాత్రమే కావు. అవి ప్రజల ఆస్తులు. నాణ్యతతో కూడిన



నిర్మాణమే ప్రభుత్వ నిధులకు నిజమైన విలువను చేకూరుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను సమగ్రంగా తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

డిసెంబర్ మొదటి వారంలో శీతాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

రాజ్యాంగ సవరణ బిల్లును ప్రభుత్వం ఈ సమావేశాల్లో తీసుకురానుంది. గత ఏప్రిల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుకు ఆమోదం లభించకపోవడంతో, ఈసారి ఎలాగైనా నెగ్గించుకోవాలని కేంద్రం పట్టుదలతో ఉంది. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్‌సభలో మూడింట రెండొంతుల (2/3) మెజారిటీ అవసరం. ప్రస్తుతం సభలో 540 మంది సభ్యులు ఉండగా, బిల్లు గట్టెక్కాలంటే కనీసం 361 ఓట్లు కావాలి. అధికార ఎన్డీయే కూటమికి 320 మంది సభ్యుల బలం ఉండటంతో, మిగిలిన సంఖ్యాబలాన్ని కూడగట్టేందుకు ఇతర పార్టీల మద్దతు కోసం ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను తొలగించేలా అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లను దామాషా ప్రకారం 50 శాతం పెంచే ఫార్ములాను కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్ష 'ఇండియా' కూటమి వ్యూహాలు రచిస్తోంది. ప్రధానంగా మూడు అంశాలపై విపక్షాలు గళమెత్తనున్నాయి: ఓటర్ల జాబితా సవరణ దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని, ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సీఈసీ రాజీనామాకు డిమాండ్: ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానికి రాహుల్ సవాల్: కీలక జాతీయ అంశాలపై తనతో ముఖాముఖి చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ సభకు రావాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు సవాల్ విసిరారు.



మరోవైపు, ఆగస్టు 13న ముగిసిన వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం అధికారికంగా ప్రోరోగ్ (ముగింపు) చేయకుండా కొనసాగించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తానికి, ఒకవైపు కీలక రాజ్యాంగ సవరణ బిల్లు, మరోవైపు ఎన్నికల సంస్కరణలపై విపక్షాల నిరసనలతో డిసెంబర్ శీతాకాల సమావేశాలు దేశ రాజకీయాల్లో వేడి పుట్టించనున్నాయి.

శ్రీశైలంలో తగ్గిన నీటిమట్టం..

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం మేల్కొనకపోతే ఈ వేసవిలో తాగునీటికి కష్టాలు తప్పవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం నీటిమట్టం 885 అడుగులు కాగా, సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుత నీటిమట్టం 829.10 అడుగులు కాగా, నీటి నిల్వ 48.57 టీఎంసీలు ఉన్నది. జూరాల, సుంకేసుల, హంద్రీ నుంచి ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. కుడి, ఎడమ విద్యుత్తు కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి సైతం నిలిచిపోయింది. శ్రీశైలంలో కనిష్ఠ స్థాయి 834 అడుగులుగా పరిగణిస్తారు. ఆ మట్టం వద్ద నిల్వ 53.28 టీఎంసీలు తక్కువే. ఇప్పుడు వాడుతున్నది డెడ్ స్టోరేజ్ కంటే కూడా దిగువన ఉన్న నీరే. గతంలో కేఆర్ఎంబీ శ్రీశైలంలో 800 అడుగుల వరకు వాడుకోవడానికి అనుమతించింది. దీనిప్రకారం ఇంకా 29 అడుగుల వరకు వాడుకోవచ్చు. ఆ 29 అడుగుల్లో చాలా తక్కువ నీరు ఉంటుంది. అంటే డ్యామ్ అడుగున నీరు వెడల్పు తక్కువ ఉండడంతో పైలోతు సైతం తక్కువ ఉంటుంది. ఈ నెల మొదటి వారంలో 51.60 టీఎంసీలతో 832 అడుగులు ఉండగా, రెండో వారంలో 48.57 టీఎంసీలు ఉండి, 829.10 అడుగులకు చేరింది. 9 రోజుల్లో 3.03 టీఎంసీలు, 2.90 అడుగుల వ్యత్యాసం కనిపిస్తున్నది. రోజుకు సగటున 0.33 టీఎంసీలు తగ్గుతున్నాయి. ఇదే వేగంతో నీటిమట్టం తగ్గితే వచ్చే మూడు నెలల్లోనే పరిస్థితి మరింత దిగజారుతుందన్నది నిపుణుల అంచనా. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట ప్రాంతాలకు కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా తాగు, సాగునీరు, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు తాగునీటికోసం శ్రీశైలం నుంచి 5 టీఎంసీలు కావాలని తెలంగాణ గతంలోనే కోరింది.ఈ నెల మొదటి వారం వరకు కేఎల్ఐ ద్వారా 2,400 క్యూసెక్కులు, పాలమూరు ద్వారా 1,250 క్యూసెక్కులు విడుదలైనట్లు అధికారి లెక్కలు చెబుతున్నాయి. ఎన్ నినో ప్రభావంతో ఈ ఏడాది శ్రీశైలానికి వచ్చిన వరద 218 టీఎంసీలు మాత్రమే. వేసవిలో ఆవిరి నష్టం, డిమాండ్ పెరుగుదల ఉండటంతో తాగునీటికి గడ్డుకాలం ఏర్పడనుంది. అధికారులు ఇప్పటికే ఈ నీటిని హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం తాగునీటి కోసం వచ్చే జూలై వరకు సరిపెట్టాలని నిర్ణయించారు. శ్రీశైలంలో వేసవిలో 800 అడుగుల కంటే దిగువకు పడిపోవడం ఖాయం. ఇప్పుడున్న 48.57 టీఎంసీలు తాగునీటికే సరిపోతాయి. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనకపోతే వేసవిలో ప్రజలకు తాగునీటిని అందించడం కష్టతరం కానుంది.

లలిత్ మోదీకి బ్రిటిష్ పౌరసత్వం

మొదటిపేజీ తరువాయి..

ప్రసంగిస్తూ లలిత్ మోదీ ఈ కీలక ప్రకటన చేశారు. అనంతరం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. "చాలా సంవత్సరాలుగా యూకేనే నా ఇల్లు. ఇక్కడి ప్రజలు, సంస్థలు, సంప్రదాయాలు, విలువలను నేను ఎంతగానో గౌరవిస్తాను. కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో సెప్టెంబర్ 15న బ్రిటిష్ పౌరసత్వం స్వీకరించే వేడుకను జరుపుకున్నాను" అని తెలిపారు. "బ్రిటిష్ పౌరుడిగా



మారడం ఒక గొప్ప అవకాశం, అదే సమయంలో ఒక బాధ్యత కూడా. దీనిని నేను గర్వంతో, కృతజ్ఞతతో, ఈ దేశానికి చెందిన వాడిననే నిజమైన భావనతో స్వీకరిస్తున్నాను" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాను ఇకపై గర్వంగా తన నివాసంగా భావించే ఈ దేశానికి సానుకూల సేవలు అందించడానికి ఎదురుచూస్తున్నట్లు వివరించారు. ఐపీఎల్‌కు సంబంధించిన ఆర్థిక అవకతవకల ఆరోపణలపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్న నేపథ్యంలో 2010లో లలిత్ మోదీ భారత్ విడిచి వెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన బ్రిటన్‌లోనే నివసిస్తున్నారు. సుమారు 16 ఏళ్ల తర్వాత ఆయనకు ఇప్పుడు బ్రిటిష్ పౌరసత్వం లభించడం గమనార్హం. బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ ××× పుట్టినరోజున ఈ వార్తను పంచుకోవడం చాలా ప్రత్యేకమని లలిత్ మోదీ పేర్కొన్నారు. తనకు ఈ ప్రకటన చేసే అవకాశం కల్పించిన ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌కు, తనకు మద్దతుగా నిలిచిన కుటుంబసభ్యులకు, స్నేహితులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సంక్రాంతి ప్రయాణికులకు 'రిగ్రెట్'

మొదటిపేజీ తరువాయి..

జనవరి 11 నుంచే రద్దీ అత్యధికంగా ఉంది. సికింద్రాబాద్, హైదరాబాద్ స్టేషన్లతో పాటు మహబూబ్‌నగర్ నుంచి మొదలయ్యే రైళ్లకు ఖమ్మం, విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, నరసాపురం, విశాఖపట్నం, తిరుపతి మార్గాల్లో నడిచే రైళ్లకు డిమాండ్ ఎక్కువగా ఏర్పడింది. ప్రతిసారి సంక్రాంతికి హైదరాబాద్ నుంచి పొరుగు రాష్ట్రం ఏపీలోని వివిధ ప్రాంతాలకు ఆ రాష్ట్ర వాస్తవ్యులు భారీ సంఖ్యలో ప్రయాణాలు చేస్తుంటారు. ఒడిశాకు వెళ్లేవారు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉంటారు. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని భారత రైల్వే శాఖ ముందస్తుగానే స్పెషల్ రైళ్లను ప్రకటిస్తే ప్రయాణికులకు కొంతైనా ఉపశమనం లభిస్తుంది.ఈ మేరకు ప్రత్యేక రైళ్లపై ప్రకటన చేయాలని ప్రయాణికులు రైల్వే యాజమాన్యాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జన సాధారణ్ రైళ్లనూ నడపాల్సిన అవసరం ఉంది. మరోవైపు రైలు టికెట్లు దొరక్క ప్రయాణికులు బస్సులు, ప్రైవేటు వాహనాల వైపు చూస్తున్నారు. పండుగ సమయంలో బస్సుల్లోనూ రద్దీ, ఛార్జీల మోత మోగే అవకాశం ఉంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967